అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 328 | 07-01-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## ఎపి ట్రాప్‌లో కాంగ్రెస్ పడిపోతోంది



పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 10 శాతం పనులను పూర్తిచేస్తే నీళ్లను వాడుకోవచ్చని మాజీమంత్రి, బిఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు.

2

## క్రాప్ హాలీడే ఇచ్చిన ప్రాజెక్టు నుంచి నీళ్లు ఎత్తిపోస్తారా



జూరాల నుంచి పాలమూరు లిఫ్ట్ పెడితే ఒక్క చుక్క నీరు కూడా రాదని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఎన్ని రోజులు పంపింగ్ చేసినా లాభం ఉండదని అన్నారు.

2

## పాలమూరు మళ్లీ దివాలా తీసేలా కుట్రలు



ఉమ్మడి ఏపీలో అత్యంత దారుణంగా నష్టపోయిన జిల్లా పాలమూరు అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పాలమూరు జిల్లాను మంత్రులు ఎవరూ పట్టించుకోలేదని తెలిపారు.

2



## కాలుష్య నివారణకు ఇవి పాలసీ అమలు

- ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు
- ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల పెంపునకు చర్యలు
- అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

ఈవి వాహనాల బ్యాటరీల సామర్థ్యం పెంపునకు కంపెనీలు చర్యలు చేపట్టాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈవి పాలసీ కింద తయారీదారులు, డీలర్లతో భేటీ ఏర్పాటు చేశామని అన్నారు. ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెంపునకు చర్యలు ఉంటాయన్నారు. మంగళవారం శాసనసభలో పొన్నం మాట్లాడుతూ.. ఈవీ వాహనాల రాయితీ అమలుతో రూ.900 కోట్ల పన్ను నష్టం అని.. ఉద్యోగులు ఈవి వాహనాలు కొనుగోలు చేస్తే 20 శాతం తగ్గింపు ఉంటుందని పొన్నం తెలియజేశారు. ఉద్యోగులకు 20 శాతం వరకు తగ్గించాలని కంపెనీలను కోరామని అన్నారు.

వార్త 2లో

# కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్



- మన పిల్లలకు మంచి భవిష్యత్ కోసం తపన
- నగరంలోపల ఉన్న పరిశ్రమలను అవతలికి తరలింపు
- నగరంలో పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలన్నదే లక్ష్యం
- పారిశ్రామిక ప్రాంతాలను నివాస యోగ్యంగా మారుస్తాం
- హిల్ట్‌పాలసీపై ప్రకటన చేస్తూ..మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

2లో



రేపటి తరాల భవిష్యత్ కోసం హిల్ట్‌పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హిల్ట్‌పాలసీపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. 'హిల్ట్‌పాలసీని సాదాసీదా భూమార్పిడిగా చూస్తున్నారు. దీనిపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తాం. హిల్ట్ పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం.. నివాస ప్రాంతంగా మారుతుంది. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు సీఎం యత్నిస్తున్నారు. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలివైపునకు తరలిస్తాం అని అన్నారు. ఈ పాలసీ మేము కొత్తగా చేస్తున్నది కాదు. దీనికోసం విస్తృతంగా చర్చలు జరిగాయి. వనరులు సమకూర్చుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. హిల్ట్ పాలసీ గురించి తెలియకుండా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు.

## ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

### శ్వాసకోస సంబంధ సమస్యలతో చేరిక

న్యూఢిల్లీ,అక్షరకలం ప్రతినిధి



కాంగ్రెస్ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో ఆమెను కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రిలో చేర్పించారు. సోనియాగాంధీ తీవ్రమైన దగ్గుతో బాధ పడుతున్న నేపథ్యంలో ఆమెను వైద్యులు పర్యవేక్షణలో ఉంచారు. ఆస్పత్రి వర్గాల సమాచారం ప్రకారం.. సోనియా గాంధీకి సీనియర్ పల్మనాలజిస్ట్ పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి స్థిరంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో నెలకొన్న తీవ్ర వాయు కాలుష్యం కారణంగానే సోనియా గాంధీకి ఈ అనారోగ్యం ఏర్పడినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. కాలుష్య స్థాయిలు పెరగడంతో శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు సోనియాగాంధీకి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరిస్థితిని నిశితంగా వైద్యులు గమనిస్తున్నట్లు సమాచారం.

## 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు

తెలంగాణ ప్రభుత్వం ప్రకటన

హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించింది. జనవరి 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. ఈ సెలవులు ప్రభుత్వ, ప్రైవేటు, వాణిజ్య పాఠశాలలకు వర్తిస్తా యని పేర్కొంది. జనవరి 16వ తేదీన కనుమ రోజును పురస్కరించుకుని ఐచ్ఛిక సెలవు కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. కనుమ రోజున రైతులు తమ పండుగను ప్రత్యేకంగా చేసుకుంటారు. కనుమ రోజున ఉత్సవాలు, పండుగ సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. జనవరి 17వ తేదీ నుంచి అన్ని పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయని స్పష్టం చేసింది.



6

## హిల్ట్ పాలసీలో లోపాలు సవరించాలి

## యాప్ ఆధారిత డిపాజిట్లతో 850 కోట్ల మోసం

### ఫాల్కన్ ఎండీ అమర్‌దీప్ అరెస్ట్

హైదరాబాద్,అక్షరకలం ప్రతినిధి

ఫాల్కన్ ఎండీ అమర్‌దీప్‌ను తెలంగాణ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. ముంబయిలో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అమర్‌దీప్‌పై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ నుంచి ఆయన ముంబయికి చేరుకోవడంతో ఇమిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకొని తెలంగాణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. డిజిటల్ డిపాజిట్ల పేరిట అమర్‌దీప్ రూ.850 కోట్లు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. యాప్ ఆధారిత డిపాజిట్లతో ఫాల్కన్ సంస్థ భారీ కుంభకోణానికి తెరతీసింది. షేర్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో ప్రజలను అమర్ మభ్యపెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. స్కామ్ వెలుగులోకి రాగానే అమర్‌దీప్ దంపతులు దుబాయ్‌కి పారిపోయారు. ఈ కేసులో ఇప్పటికే సీఈవో, అమర్‌దీప్ సోదరుడిని అధికారులు అరెస్ట్ చేశారు. ఫాల్కన్ ఇన్‌వాయిస్ డిస్కౌంటింగ్ పేరిట భారీ పెట్టుబడి మోసానికి పాల్పడినట్లు సీఐడీ పోలీసులు తెలిపారు. నకిలీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా మోసాలు చేశారని.. ప్రముఖ ఎంఎన్‌సీల పేర్లతో ఫేక్ ఇన్‌వాయిస్ ఒప్పందాలు చేసుకున్నట్లు గుర్తించామన్నారు. దాదాపు 7,056 మంది డిపాజిటర్లు.. అందులో 4,065 మంది బాధితులు ఉన్నారని తెలిపారు. తక్కువ కాలంలో ఎక్కువ పెట్టుబడి వచ్చేలా బాధితులను ఆకర్షించారన్నారు. ఇప్పటి వరకు 11 మంది నిందితులను అరెస్ట్ చేశామని.. వీరిలో డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్‌లు, చార్టర్డ్ అకౌంటెంట్‌లు ఉన్నారని తెలిపారు.



6

## 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం

## సంక్రాంతి రద్దీకి ప్రత్యేక బస్సులు

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి



సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఏపీ, తెలంగాణ జిల్లాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతుందని రంగారెడ్డి రీజియన్ మేనేజర్ శ్రీలత తెలిపారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ప్రత్యేక బస్సులను నడుపుతామని అన్నారు. ఈ మేరకు స్పెషల్ ఆపరేషన్స్‌పై మహాత్మాగాంధీ బస్టాండ్‌లో పోలీస్, ట్రాఫిక్ అధికారులతో సమన్వయ సమా వేశం నిర్వహించారు. బస్సులపై వారికి సూచనలు చేశారు. విజయవాడ, నల్లగొండ, ఖమ్మం ప్రాంతాలకు ఎల్‌బీనగర్ నగర్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు చెప్పారు.

## సింగరేణిలో త్వరలో క్యాథ్ ల్యాబ్: భట్టి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



సింగరేణి కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 75 రోజుల్లో గోదావరిఖనిలో క్యాత్ ల్యాబ్ ప్రారంభిస్తామని చెప్పారు. సింగరేణిపై శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. 32మంది వైద్యుల కోసం నోటిఫికేషన్ ఇచ్చాం. త్వరలో భర్తీ చేస్తాం. 176 మంది పారామెడికల్ సిబ్బంది నియామక ప్రక్రియ జరుగుతోంది.

## అశాస్త్రీయంగా జిల్లాల ఏర్పాటు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



: తెలంగాణలో గత ప్రభుత్వం జిల్లాలు, మండలాలను అశాస్త్రీయంగా, అసంబద్ధంగా రూపొందించిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. దీనిని సవరించాల్సి ఉందన్నారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి మాట్లాడుతూ..మ్యాజిక్ ఫిగర్ కోసమే రాష్ట్రంలో మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపట్టిందని విమర్శించారు.

## ఎపి ట్రాప్‌లో కాంగ్రెస్ పడిపోతోంది

**మా హయాంలోనే 90శాతం పనులు పూర్తి**

**పదిశాతం పనులు పూర్తి చేస్తే నీళ్లు వాడుకోవచ్చు**

**పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై బిఆర్ఎస్**

**కొత్త ప్రాజెక్టు కడితే ఎప్పటికి పూర్తవుతుందో ?**

**రిజర్వాయర్లను సందర్శించిన బిఆర్ఎస్ నేతలు**

**కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి నిరంజన్ రెడ్డి**

**మహబూబ్‌నగర్, అక్షరకలం ప్రతినిధి**

పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 10 శాతం పనులను పూర్తిచేస్తే నీళ్లను వాడుకోవచ్చని మాజీమంత్రి, బిఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు కొత్త ప్రాజెక్టు కడితే ఎప్పటికి పూర్తవుతుందని ప్రశ్నించారు. ఏపీ ట్రాప్‌లో కాంగ్రెస్ నేతలు పడిపోవద్దన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు 90 శాతం పూర్తయ్యాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. రూ.32 వేల కోట్ల పనులు బీఆర్ఎస్ పూర్తి చేసిందని తెలిపారు. రూ.27 వేల కోట్ల బిల్లులు చెల్లించామని పేర్కొన్నారు. కేసీఆర్ వచ్చాక తెలంగాణ నీటి లభ్యత గురించి తెలియజేశారని అన్నారు. ముందే అప్రమత్తమైతే తెలంగాణ నీటి వాటాను కోల్పోయేది కాదని అభిప్రాయపడ్డారు. పాలమూరులో పడావు పడ్డ ప్రాజెక్టులపై గులాబీ పార్టీ సమరభేరీ



మోగించింది. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది. నార్లపూర్ పంప్‌హౌజ్, రిజర్వాయర్, వ్టటెం పంప్‌హౌజ్, కరివెన రిజర్వాయర్లను సందర్శించారు. ప్రాజెక్టులను పడావు పెట్టిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. జూరాలకు సరాసరి 25 రోజులు వరద వస్తుందని అన్నారు. జూరాల ప్రాజెక్టు కడితే తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. 3 లక్షల పైచిలుకు జనం ముంపునకు గురవుతారని పేర్కొన్నారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయి అన్ని రిజర్వాయర్లను నింపితే 68 టీఎంసీల నీళ్లు వస్తాయని తెలిపారు. అవసరమైతే మళ్లీ నీళ్లను నింపుకోవచ్చని అన్నారు. దీనివల్ల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. తెలంగాణ నీళ్లను వాడుకుంటే ఇబ్బందని జూరాల ప్రాజెక్టు తీసుకొచ్చారని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్టును కాంగ్రెస్ నాయకులు 40 ఏళ్ల నుంచి ప్రజలకు చూపిస్తున్నారని నిరంజన్ రెడ్డి తెలిపారు. జూరాల నుంచి నీళ్లు తీసుకోవడం అంటే పాలమూరుకు నీళ్లు వద్దని చెప్పడమే అని స్పష్టం చేశారు. ఇంత చేసినా జూరాల వద్ద నీళు ్లండవని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచిని తక్కువ చేసి చూపించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఏం కోల్పోయామో అర్థమైతే ఎప్పటికీ మిమ్మల్ని క్షమించరని హెచ్చరించారు. చరిత్రలో కాంగ్రెస్‌కు స్థానమే ఉండదని.. ఎప్పటికైనా చరిత్రలో నిలిచేది కేసీఆరే అని స్పష్టం చేశారు. దొంగ మాటలు, మోసాలతో ప్రజలను ముంచాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి జీవో 24ను ఒకసారి చదువుకోవాలని సూచించారు. 90 శాతం పనులు పూర్తయిన ప్రాజెక్టును ఆపడమేంటని ఆయన ప్రశ్నించారు. తట్టెడు మట్టి తీయకుండానే బీఆర్ఎస్ ప్రభుత్వంపై అబద్ధాలు ఆడుతున్నారని మండిపడ్డారు. అనేక కేసులు వేసి ఏపీ ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులు సహకరించారని ఆరోపించారు. జూరాల నుంచి పాలమూరుకు నీళ్లు అంటేనే పెద్ద కుట్ర అని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. తప్పుల తడకగా ఉత్తమ్ కుమార్ రెడ్డి పీపీటీ ఇచ్చారని విమర్శించారు. హరీశ్‌రావు పవర్‌ఫుల్ ప్రజెంటేషన్‌తో ఉత్తమ్‌కు పీపీటీతో సమాధానమిచ్చారని తెలిపారు. ప్రజలకు అన్ని విషయాలపై సంపూర్ణ అవగాహన ఉందని అన్నారు. కృష్ణా నది నీళ్లను తెలంగాణకు దక్కకుండా చేసేందుకే కుట్రలు కొనసాగుతున్నాయని ఆరోపించారు.అప్పుడైనా.. ఇప్పుడైనా కృష్ణా నీళ్లు పాలమూరుకు రాకుండా చేస్తున్నారని అన్నారు. నిజాం కాలంలోనే కృష్ణా నీటి కోసం అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేశారని తెలిపారు. తుంగభద్రలో నీటి పంపకాలపై 65 టీఎంసీల కోసం 1944లోనే ఒప్పందాలు జరిగాయని అన్నారు. సిద్దేశ్వరం దగ్గర ఆ ప్రాజెక్టు కట్టి ఉంటే గ్రావిటీ ద్వారా పాలమూరుకు నీళ్లు వచ్చేవని పేర్కొన్నారు. జల విద్యుత్ కోసం కట్టిన శ్రీశైలం నుంచి తెలుగుగంగ పేరుతో నీటిని తరలించారని అన్నారు. తెలుగుగంగ ద్వారా కడప, నెల్లూరు జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు నీళ్లు అందించారని పేర్కొన్నారు. కృష్ణా నదిని మొత్తం మలుపుకు పోయేలా పోతిరెడ్డిపాడును చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం దరిదాపుల్లోకి రాకుండా చేసే కుట్ర అప్పుడు జరిగిందని.. ఇప్పుడు కూడా జరుగుతోందని అన్నారు. కాంగ్రెస్ లేవనెత్తిన అంశం అసాధ్యమని తెలిపారు.

## క్రాప్ హాలీడే ఇచ్చిన ప్రాజెక్టు నుంచి నీళ్లు ఎత్తిపోస్తారా

**జూరాల నుంచి నీళ్లు ఎత్తిపోయడం అసాధ్యం**

**కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**

**మహబూబ్‌నగర్, అక్షరకలం ప్రతినిధి**

జూరాల నుంచి పాలమూరు లిఫ్ట్ పెడితే ఒక్క చుక్క నీరు కూడా రాదని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఎన్ని రోజులు పంపింగ్ చేసినా లాభం ఉండదని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాను ఎడారిగా మార్చే ఆలోచనలు చేస్తున్నారని అన్నారు. దీనిపై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎందుకు ఈ ప్రాజెక్టు గురించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడలేదని ప్రశ్నించారు. యాసంగిలో జూరాల ప్రాజెక్టు కింద ఆయకట్టుకు క్రాప్ హాలీ డే ఇచ్చారని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి గుర్తుచేశారు. క్రాప్ హాలీడే ఇచ్చిన ప్రాజెక్టు నుంచి నీళ్లు ఎత్తిపోస్తారా అని ప్రశ్నించారు. జూరాల నుంచి నీళ్లు ఎత్తిపోయడం అసాధ్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు మళ్లీ తొండి మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నేతలు అజ్ఞానంతో మాట్లాడటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. బూత్‌పూర్ రిజర్వాయర్ నుంచి నీటిని ఎలా ఎత్తిపోస్తారని ప్రశ్నించారు. పాలమూరులో పడావు పడ్డ ప్రాజెక్టులపై గులాబీ పార్టీ సమరభేరీ మోగించింది. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది. నార్లపూర్ పంప్‌హౌజ్, రిజర్వాయర్, వ్టటెం పంప్‌హౌజ్, కరివెన రిజర్వాయర్లను సందర్శించారు. ప్రాజెక్టులను పడావు పెట్టిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అట్టర్ ఎ÷-లాప్ అవుతుందని విమర్శించారు. కొడంగల్ లిఫ్ట్‌తో ప్రజాధనం కచ్చితంగా వృథా అవుతుందని అన్నారు. కేసీఆర్ గొప్పగా ప్రాజెక్టు డిజైన్ చేస్తే.. దాన్ని పడావు పెట్టారని మండిపడ్డారు. కాల్వలకు టెండర్లు పిలిచి పూర్తి చేస్తే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలకు నీళ్లు వస్తాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి అవగాహన లేకుంటే నిపుణులతో మాట్లాడి తెలుసుకోవాలని సూచించారు. మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చి కమిషన్లు దండుకున్న ఘనత కాంగ్రెస్ పాలకులదే అని లక్ష్మారెడ్డి విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం పూర్తయ్యాయని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి ఉంటే ఆరు నెలల్లోనే పాలమూరు ప్రాజెక్టు పూర్తయ్యేదని అన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేయకుండా నోటికొచ్చిన అబద్దాలు మాట్లాడుతున్నారని లక్ష్మారెడ్డి మండిపడ్డారు.

# పాలమూరు మళ్లీ దివాలా తీసేలా కుట్రలు

## కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ శ్రీనివాస గౌడ్



**మహబూబ్‌నగర్, అక్షరకలం ప్రతినిధి**

ఉమ్మడి ఏపీలో అత్యంత దారుణంగా నష్టపోయిన జిల్లా పాలమూరు అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పాలమూరు జిల్లాను మంత్రులు ఎవరూ పట్టించుకోలేదని తెలిపారు. ఆస్తులు కూడబెట్టుకున్నారు తప్ప రైతులను ఆదుకోలేదని విమర్శించారు. పాలమూరులో పడావు పడ్డ ప్రాజెక్టులపై గులాబీ పార్టీ సమరభేరీ మోగించింది. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది. నార్లపూర్ పంప్‌హౌజ్, రిజర్వాయర్, వ్టటెం పంప్‌హౌజ్, కరివెన రిజర్వాయర్లను సందర్శించారు. ప్రాజెక్టులను పడావు పెట్టిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీలో రెండు ట్రిబ్యునల్‌లు ఏర్పాటైనా పాలమూరును పట్టించుకోలేదని అన్నారు. జూరాల ప్రాజెక్టు మొత్తం ఎండిపోతుందని శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. యాసంగి పంటలకు జూరాల ఆయకట్టుకు క్రాప్ హాలీడే ఇచ్చారని తెలిపారు. ఈ జూరాల నుంచి 70 టీఎంసీల నీటిని ఎత్తిపోస్తారా అని ప్రశ్నించారు. ఇదేం ప్రభుత్వం? అసలు నీళ్ల మీద సోయి ఉందా అని నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును 90 శాతం పూర్తి చేసుకున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తట్టెడు మన్ను తీయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తారా అని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. పాలమూరు మళ్లీ దివాలా తీసేలా కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. పాలమూరును సస్యశ్యామలం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. రాజకీయ కోణంలో చూడకుండా పాలమూరు బాగు చేయాలని సూచించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ 45 టీఎంసీలకు ఒప్పుకోమని తెలిపారు. మా పాలమూరు జిల్లాకు కేటాయించిన నీళ్లు మాకు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు మీరిచ్చిన నీళ్ల కంటే డబుల్ నీళ్లను కేటాయించుకుంటామని తెలిపారు.

# కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

**మన పిల్లలకు మంచి భవిష్యత్ కోసం తపన**

**నగరంలోపల ఉన్న పరిశ్రమలను అవతలికి తరలింపు**

**నగరంలో పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలన్నదే లక్ష్యం**

**పారిశ్రామక ప్రాంతాలను నివాస యోగ్యంగా మారుస్తాం**

**హిల్ట్‌పాలసీపై ప్రకటన చేస్తూ..మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

రేపటి తరాల భవిష్యత్ కోసం హిల్ట్‌పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హిల్ట్‌పాలసీపై చర్చ సంరద్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. 'హిల్ట్‌పాలసీని సాదాసీదా భూమార్పిడిగా చూస్తున్నారు. దీనిపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తాం. హిల్ట్ పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం.. నివాస ప్రాంతంగా మారుతుంది. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు సీఎం యత్నిస్తున్నారు. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలివైపునకు తరలిస్తాం అని అన్నారు. ఈ పాలసీ మేము కొత్తగా చేస్తున్నది కాదు. దీనికోసం విస్తృతంగా చర్చలు జరిగాయి. వనరులు సమకూర్చుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. హిల్ట్ పాలసీ గురించి తెలియకుండా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. పారిశ్రామికవేత్తల భూములను.. ప్రభుత్వ భూములని ప్రచారం చేస్తున్నారు. జీవో ఎంఎస్ 19కు సంబంధించి లీజు భూములపై ప్రభుత్వానికి సర్వాధికారులు ఉంటాయని గత ప్రభుత్వం జీవో తెచ్చింది. స్వచ్ఛందంగా ముందుకు వస్తే భూములు కన్వర్ట్ చేస్తాం. నగరవాసులను కాలుష్యం నుంచి రక్షించాలన్నదే మా లక్ష్యం అన్నారు. మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హేతుబద్ధత, శాస్త్రీయత ఉండాలని చూస్తున్నాం. భవిష్యత్ గురించి ఆలోచించే మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. మనం ఇన్ఫర్మేషన్ రెవల్యూషన్‌లో ఉన్నామని, అంతరిక్షంలో ఇళ్లు కట్టుకోబోతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నాం కానీ, ఈ భూమిపై పుట్టిన జీవికి స్వచ్ఛమైన గాలి, నీరు అందించలేని అసమర్థ నాగరికతలో ఉన్నామనేది చేదు నిజం. అభివృద్ధి పేరిట జరుగుతున్న పర్యావరణ



విధ్వంసాన్ని ఆపి, రాబోయే తరాలకు ఒక 'క్లీన్ ఎన్విరాన్ మెంట్'ను అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 'హిల్ట్' పాలసీకి శ్రీకారం చుట్టిందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. చాలా మంది హిల్ట్ పాలసీని కేవలం పారిశ్రామిక ప్రాంతాలను నివాస ప్రాంతాలుగా మార్చే ఒక సాదాసీదా 'ల్యాండ్ ట్రాన్స్‌ఫార్మేషన్' ప్రక్రియగా చూస్తున్నారు. కానీ ఇది కేవలం రెవెన్యూ రికార్డుల్లో మార్పు కాదు. 'పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించి, మన పిల్లలకు పీల్చేందుకు స్వచ్ఛమైన గాలిని, తాగేందుకు విషరహితమైన నీటిని అందించాలన్నదే మా సంకల్పం. ఇది రాబోయే తరాల కోసం మా ప్రభుత్వం వేస్తున్న ఆరోగ్యకరమైన పునాది అని మంత్రి వివరించారు. 1970వ దశకంలో హైదరాబాద్ పారిశ్రామిక ప్రస్థానం మొదలైంది. అప్పట్లో బాలానగర్, సనత్ నగర్, ఉప్పల్, జీడిమెట్ల వంటి ప్రాంతాలు నగరం వెలుపల ఉండేవి. కానీ నేడు..ఈ ప్రాంతాలు నగరం నడిబొడ్డున చేరాయి. ఫ్యాక్టరీ గోడ పక్కనే అపార్ట్‌మెంట్లు వెలిశాయి. పరిశ్రమల చిమ్నీల నుండి వచ్చే విషపూరిత పొగ నేరుగా బెడ్‌రూమ్‌ల్లోకి ప్రవేశిస్తోంది. నివాస గృహాలకు, పరిశ్రమలకు మధ్య ఉండాల్సిన 'బఫర్ జోన్' మాయమైపోయింది. మనం మన పిల్లల కోసం కోట్ల ఆస్తులు కూడబెట్టవచ్చు కానీ, వారు పీల్చే గాలి, తాగే నీరు విషతుల్యం అయితే ఆ ఆస్తుల వల్ల ఉపయోగం ఏంటని మంత్రి ప్రశ్నించారు. ఇది 'బిడ్డలకు బంగారు గిన్నెలో విషం ఇచ్చి తాగమన్నట్టు' ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి ఒక్కసారి నాశనమైతే తిరిగి రాదని, మనం ఈ భూమికి యజమానులం కాదని, కేవలం ధర్మకర్తలం మాత్రమేనని గుర్తుచేశారు. చరిత్రలో గొప్ప మార్పులన్నీ ఒకే అడుగుతో మొదలవుతాయని, అభివృద్ధి పేరిట జరుగుతున్న విధ్వంసాన్ని ఆపడానికి ఆ మొదటి అడుగు తెలంగాణ నుండే ఎందుకు పడకూడదని మంత్రి శ్రీధర్ బాబు ఉద్ఘాటించారు. రాజకీయ విమర్శలు పట్టించుకోకుండా, నేల మనుగడ కోసం, పిల్లల ప్రాణాలను కాపాడటం కోసం ఈ చారిత్రక బాధ్యతను ప్రభుత్వం భుజానెత్తుకుందని ఆయన స్పష్టం చేశారు. పరిశ్రమలను జనావాసాలకు దూరంగా తరలించడం ద్వారా హైదరాబాద్‌ను కేవలం కాంక్రీట్ వనంగా కాకుండా, ఒక నివాసయోగ్యమైన మహా నగరంగా మార్చడమే 'హిల్ట్' పాలసీ అంతిమ లక్ష్యమని ఆయన వ్యాఖ్యానించారు.

# కాలుష్య నివారణకు ఇవి పాలసీ అమలు


**ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు**

**ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల పెంపునకు చర్యలు**

**అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఈవి వాహనాల బ్యాటరీల సామర్థ్యం పెంపునకు కంపెనీలు చర్యలు చేపట్టాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈవి పాలసీ కింద తయారీదారులు, డీలర్లతో భేటీ ఏర్పాటు చేశామని అన్నారు. ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెంపునకు చర్యలు ఉంటాయన్నారు. మంగళవారం శాసనసభలో పొన్నం మాట్లాడుతూ.. ఈవీ వాహనాల రాయితీ అమలుతో రూ.900 కోట్ల పన్ను నష్టం అని.. ఉద్యోగులు ఈవి వాహనాలు కొనుగోలు చేస్తే 20 శాతం తగ్గింపు ఉంటుందని పొన్నం తెలియజేశారు. ఉద్యోగులకు 20 శాతం వరకు తగ్గించాలని కంపెనీలను కోరామని అన్నారు. ఎంఎన్ సి కంపెనీలు ఈవి వాహనాలు కొనుగోలు చేసేలా విధానం ఉంటుందని, పిఎం ఈ డ్రైవ్ కింద 575 ఆర్టిసి బస్సులు నడుస్తున్నాయని చెప్పారు. కొత్తగా 200కు పైగా ఈవి బస్సులు వస్తున్నాయని, వరంగల్ లో 100, నిజామాబాద్ లో 50 బస్సులు వస్తున్నాయని పేర్కొన్నారు. 15 ఏళ్లు దాటిన వాహనాలను స్క్రాప్ చేయాలని, స్క్రాప్ పాలసీ కింద ప్రోత్సాహం ఇచ్చేలా జివో తీసుకువచ్చామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రి ఈ కీలక ప్రకటన చేశారు. తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఈవీ పాలసీని తీసుకువచ్చామని, ఈ ఏడాది కాలంలో లక్ష ఈవీ వాహనాలు అమ్ముడయ్యాయని వెల్లడించారు. కాలుష్యం తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలని భాజపా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలపై కేంద్రం సబ్సిడీ ఇస్తోందని.. రాష్ట్ర ప్రభుత్వం కూడా అలా ఇస్తోందా? అని



ప్రశ్నించారు. ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఈవీలను తక్కువగా వినియోగిస్తున్నారు. రాష్ట్రం మొత్తంపై ఆ తరహా వాహనాలు 70 వేలే నడుస్తున్నాయి. కాలుష్యం తగ్గాలంటే ఈ సంఖ్య పెరగాలి. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ ప్రభుత్వం ప్రోత్సహించాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలి. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మీద కేంద్రం సబ్సిడీ ఇస్తుంది.. తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల మీద సబ్సిడీ ఇస్తుందా? కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో 40శాతం మాత్రమే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ఉందని తెలిపారు.ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ వాహనాలను వాడటం లేదని.. తెలంగాణలో 70 వేల ఎలక్ట్రిక్ వాహనాలే నడుస్తున్నాయని వెల్లడించారు. పొల్యూషన్ తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలి.. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ.. ప్రోత్సహించాలని కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలని తెలిపారు. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని చెప్పారు. త్రీ వీలర్, ఫోర్ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రమోట్ చేయాలని సిర్పూర్ బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. 'హైదరాబాద్‌ను పొల్యూషన్ ఫ్రీ చేయాలంటే.. ఎలక్ట్రిక్ వాహనాలను వాడాలి.. ఎలక్ట్రిక్, సోలార్ ప్యానెల్ తో నడిచే వాహనాలను ప్రోత్సహించాలి.. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలంటే పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలి.. పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి.. ఇవీ పాలసీని తీసుకుని వస్తున్నందుకు ధన్యవాదాలు' అని ఎమ్మెల్యే వెల్లడించారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలంటే ఈవీలను వాడాలని చెప్పారు. వినియోగం పెరిగేందుకు పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలని.. పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈవీ పాలసీ తీసుకొస్తున్నందుకు ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# పరకామణి కేసులో హైకోర్టు కీలక వ్యాఖ్యలు

## ప్రమేయం ఉన్న పోలీసులపై క్రిమినల్ కేసులు నమోదుకు ఆదేశం

**అమరావతి,**

తిరుమలలో సంచలనం సృష్టించిన పరకామణి కేసులో ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీసు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. పరకామణి కేసుపై మంగళవారం హైకోర్టులో విచారణకు రాగా.. కేసు దర్యాప్తులో ముందుకు సాగాలని సీఐడీ, ఏసీబీని న్యాయస్థానం ఆదేశించింది. కౌంటింగ్ అంశంలో టేబుల్ ఏర్పాట్లపై సూచనలివ్వాలని హైకోర్టు స్పష్టం చేసింది. నిందితులతో కొందరు పోలీసులు చేతులు కలిపినట్లు సీఐడీ నివేదికలో స్పష్టంగా ఉందని.. వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చోరీ కేసు మినహా సీఐడీ, ఏసీబీ దర్యాప్తులో తేలిన ఇతర అంశాలపై దర్యాప్తు కొనసాగించుకోవచ్చని తేల్చిచెప్పింది. తదుపరి విచారణను హైకోర్టు జనవరి 8 వాయిదా వేసింది. కాగా.. ఈ కేసులో అప్పటి సీఐ జగన్ మోహన్ రెడ్డి, టూటౌన్ సీఐ చంద్రశేఖర్‌తో పాటు నిందితుడు రవికుమార్ ఆస్తులను పరిశీలించిన ఎస్ఐ లక్ష్మీ రెడ్డికి కూడా ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ ముగ్గురు పోలీసు అధికారులను పోలీస్ శాఖ వీఆర్‌కు పంపించింది. అయితే ఈ కేసుతో ప్రమేయం ఉన్న పోలీసులపై చర్యలు తీసుకోవాలన్న హైకోర్టు ఆదేశాలతో ఈ ముగ్గురిపై ఏపీ సీఐడీ కేసు నమోదు చేసే అవకాశం ఉంది. అలాగే ఈ కేసుకు సంబంధించి కొన్ని పత్రాలను తారుమారు చేశారనే అభియోగాలు ఎదుర్కొంటున్న వన్‌టౌన్ సీఐ విజయ్‌కుమార్‌పై కేసు నమోదు చేస్తారా? లేదా? అన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

# ఓఎన్‌జిసి పైపులైన్‌లో గ్యాస్ లీక్

## భారీగా ఎగిసిపడ్డ మంటలు

## అప్రమత్తం అయిన అధికారులు

**అంబేద్కర్ కోనసీమ,**

మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ పైపులైన్ నుంచి గ్యాస్ లీకై భారీగా మంటలు ఎగసిపడ్డాయి. గ్యాస్ గాలిలోకి ఎగజిమ్మడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అది చూసి గ్రామస్థులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. అధికారులకు సమాచారం ఇవ్వడంతో మండల తహశీల్దార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్యాస్ లీక్ అవుతున్న ప్రదేశాన్ని పరిశీలించి వెంటనే ఓఎన్జీసీ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఓఎన్జీసీ టెక్నికల్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే పని మొదలు పెట్టారు. మలికిపురం మండలంలో గ్యాస్ లీకేజ్ విషయంపై మంత్రి సుభాష్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్, కంపెనీ ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. గత ఏడాది ఆగస్టులోనూ ఇదే గ్రామంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ అయ్యింది. ఇక్కడ తరుచూ గ్యాస్ లీక్ అవుతున్న సంఘటనలు జరుగుతుండడంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా దీని వల్ల తీవ్ర ప్రమాదం జరగొచ్చుని, తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లీకేజీలు కాకుండా చర్యలు తీసుకోవాలని.. లేదంటే గ్రామ ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ లీక్ ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్‌కి ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఓఎన్‌జీసీ సిబ్బంద్గి ÷ర్ ఇంజన్లతో మంటలు కంట్రోల్ చేస్తున్నారు.

# గ్యాస్ లీక్ ఘటనపై చంద్రబాబు ఆరా

## తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశం

**అమరావతి,**

అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ డ్రిల్ సైట్ నుంచి గ్యాస్ లీకేజీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఈ విషయంపై మంత్రులు అచ్చెన్నాయుడు, వాసంశెట్టి సుభాష్, అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. తాము ఇప్పటికే లీకేజీ ఘటనపై స్థానిక అధికారులతో మాట్లాడామని.. సహాయ చర్యలను ముమ్మరం చేయాలని సూచించినట్లు సీఎంకు మంత్రులు వివరించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని... సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంటలను వెంటనే అదుపులోకి తెచ్చేలా చూడాలన్నారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీ ప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని మంత్రులకు, అధికారులకు సీఎం సూచించారు. పరిస్థితిపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. కాగా.. అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ గ్యాస్ లీకేజ్ అవడంతో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ డా.ఆర్.మహేశ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పరిస్థితిపై అధికారులతో కలిసి సమీక్ష జరిపారు. భద్రతా చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. అలాగే సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ మహేశ్ కుమార్ ఆదేశించారు.

# ప్రజల సహకారంతోనే అవినీతి నిర్మూలన

## జ్వాలా స్వచ్ఛంద సంస్థ వినూత్న కార్యక్రమం

**హన్మకొండ**

నూతన సంవత్సర వేడుకలను హనుమకొండ కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఒకరికొకరూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం అవినీతి నిర్మూలన కోసం జ్వాలా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్‌లో జరిగిన వినూత్న కార్యక్రమంలో అధికారులు పాలుపంచుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రభుత్వాధికారులతో అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. హన్మకొండ కలెక్టరేట్‌లో అవినీతికి వ్యతిరేకంగా ప్రభుత్వాధికారుల సంతకాలు సేకరించారు. అవినీతికి వ్యతిరేకంగా హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీశ్ తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహశబరీశ్ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వం సరిపడా వేతనం ఇస్తోందని తెలిపారు. అధికారులు మంచి జీతంతో జీవితం గడపాలని సూచించారు. అవినీతిని ప్రోత్సహించొద్దని కలెక్టర్ స్నేహ శబరీశ్ కోరారు. దేశాభివృద్ధికి ప్రథమ శత్రువు ప్రభుత్వాధికారుల అవినీతినేనని జ్వాలా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ప్రశాంత్ తెలిపారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి అవినీతి పెరుగుతునే ఉందని చెప్పుకొచ్చారు. ప్రజలు, అధికారులు, ప్రభుత్వం అవినీతి అంతం కోసం కలిసిరావాలని ప్రశాంత్ పిలుపునిచ్చారు.

# గవర్నర్ నజీర్‌కు లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు

**అమరావతి,**

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంచి ఆరోగ్యం ఆరోగ్యంతో మరింత కాలం జీవించాలన్నారు. దేశానికి మరిన్నీ ఏళ్ల పాటు సేవా చేయాలన్నారు. గవర్నర్ జస్టిస్ నజీర్ మరింత కాలం ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. రాజ్యాంగంపై లోతైన అవగాహన, జ్యూడిషియరీలో విశేష అనుభవం ఆయనకు ఉందన్నారు. గవర్నర్ గారి స్థిరమైన నాయకత్వంలో రాష్ట్రంలో సాధికారతతోపాటు ప్రజాస్వామిక సంస్థలు బలోపేతం అవుతాయని మంత్రి నారా లోకేశ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా గవర్నర్‌కు లోకేశ్ జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు.

# వెనెజువెలా అధ్యక్ష భవనం వద్ద కాల్పులు

## మాకు సంబంధం లేదని ప్రకటించిన అమెరికా

**కారకాస్,**



వెనెజువెలా రాజధాని కారకాస్‌లోని అధ్యక్ష భవనం వద్ద భారీ కాల్పులు, పేలుళ్లు కలకలం రేపాయి. అధ్యక్షుడు నికోలస్ మదురోను యూఎస్ భద్రతా సిబ్బంది అరెస్ట్ చేసి తీసుకెళ్లిన తరువాత వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్జ్ ప్రమాణం స్వీకారం చేశారు. ఇది జరిగిన గంటల వ్యవధిలోనే అంటే సోమవారం రాత్రి సమయంలో కారకాస్‌లోని అధ్యక్ష భవనంపై గుర్తు తెలియని డ్రోన్ సంచరించింది. దీనిని గమనించిన భద్రతా దళాలు.. డ్రోన్‌పై అటాక్ చేశాయి. భారీగా కాల్పులు జరిపాయి. ప్రస్తుతం అక్కడ వాతావరణం ప్రశాంతంగా ఉన్నట్లు సమాచారం. కాగా, ఈ కాల్పులకు ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఇదిలాఉంటే.. ఈ కాల్పుల ఘటనకు అమెరికాకు సంబంధం లేదని వైట్‌హౌస్ నుంచి ఒక ప్రకటన వచ్చింది. డ్రోన్ విషయంలో అమెరికా ప్రమేయం ఏమాత్రం లేదని ప్రకటనలో పేర్కొంది వైట్‌హౌస్. ఇకపోతే అమెరికా డెల్టా ఫోర్స్ సైన్యం జనవరి 3వ తేదీన వెనెజువెలాపై దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్య సిలియా ఎ÷–లోర్స్‌ను కస్టడీలోకి తీసుకుంది. తాజాగా నికోలస్ మదురోను, ఆయన భార్య సిలియాను అమెరికా అధికారులు న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టులో మదురో తన వాదనలు వినిపిస్తూ.. తాను ఏ తప్పూ చేయలేదని, తనను కిడ్నాప్ చేశారని జడ్జి ముందు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మదురోపై ఉన్న నార్కో టెర్రరిజం ఆరోపణలను జడ్జి ఆల్విన్ హెల్లర్ స్టీన్ చదివి వినిపించగా.. అందుకు మదురో సమాధానం ఇస్తూ, తాను నిర్దోషినని, తనకు ఏమీ తెలియదని జవాబు ఇచ్చారు. అంతకు ముందు మదురోను కోర్టుకు తీసుకెళ్తున్న విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ వీడియోలో మదురో కుంటుతున్నట్టు నడుస్తున్నారు. మదురో చేతికి సంకెళ్లు వేసి ఉన్నాయి. బూడిద రంగు ట్రాక్‌సూట్ ధరించి ఉన్న ఆయన సాయుధ ట్రక్కు నుంచి దిగి నెమ్మదిగా హెలికాప్టర్ వైపు నడుస్తున్నారు. ఆ వీడియో చూసిన వాళ్లు మదురోకు గాయాలు అయినట్టు అనుమానిస్తున్నారు. మదురో ఇప్పటికీ తనను తాను వెనెజువెలా అధ్యక్షుడిగా న్యాయమూర్తికి పరిచయం చేసుకున్నారు. తాను అక్కడ కిడ్నాప్‌నకు గురయ్యానని చెప్పారు. కాగా, మదురో భార్య సిలియా ఫ్లోర్స్ కూడా న్యాయమూర్తికి తన వాదన వినిపించారు. తాను ఏ తప్పు చేయలేదని, పూర్తిగా అమాయకురాలినని జవాబు ఇచ్చారు. కాగా, మదురోపై మోపిన అభియోగాలను క్షుణ్ణంగా పరిశీలించిన జడ్జి ఆల్విన్ హెల్లర్ స్టీన్.. తదుపరి విచారణను మార్చి 17కు వాయిదా వేశారు.


# సోయా కొనుగోళ్లపై ఆందోళన

## బీఆర్ఎస్ పిలుపుతో జిల్లా బంద్

## స్వచ్ఛందంగా వాణిజ్య సంస్థల మద్దతు

## మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అరెస్ట్

**ఆదిలాబాద్,**



:ప్రభుత్వం వెంటనే సోయా కొనుగోళ్ల చేపట్టాలని మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బంద్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. దీంతో పట్టణంల వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. పట్టణంలో బిఆర్ఎస్ బైక్ ర్యాలీ నిర్వహించింది. ఈ క్రమంలో ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించడానికి మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. జోగు రామన్న ఆధ్వర్యంలో ఈ బంద్ నిర్వహించారు. సోయా కొనుగోలులో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



పోరాడుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తమపై కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. రైతులు సరైన గిట్టుబాటు ధరలేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలకు న్యాయం చేసేవరకు తాము పోరాడు తామని బీఆర్ఎస్ నేతలు





స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమం పెద్దఎత్తున జరుగుతున్న సమయంలో పోలీసులు భారీ బలగాలతో ఆర్టీసీ డిపో వద్దకు చేరుకున్నారు. ప్రజల మౌలిక హక్కులపై అడ్డగోలుగా ఇబ్బందులు కలిగించకుండా జాగ్రత్త తీసుకోవాలని వారిని హెచ్చరించారు. అయితే, ఆందోళన చేస్తున్న జోగు రామన్నతో సహా మరికొంతమంది నేతలను అరెస్టు చేశారు. ఈ ఘటనతో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆందోళనల నేపథ్యంలో జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, గులాబీ శ్రేణులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు. తాము శాంతియుతం గా ధర్నా చేస్తుంటే పోలీసులు ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



అలాగే రైతులకు గిట్టుబాటు ధరలు, సరైన రాయితీలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈక్రమంలో ఆర్టీసీ డిపో వద్ద పోలీసు బలగాలు భారీగా మోహరించాయి. జోగు రామన్నతో సహా పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. జోగు రామన్న ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సోయా కొనుగోలుపై బంద్ నిర్వహించాలని పిలుపునిచ్చారు. గత కొంత కాలంగా సోయా రైతులు పడుతున్న ఇబ్బందులపై పోరాటం చేస్తున్నారు. ముఖ్యంగా సోయా కొనుగోలులో గిట్టుబాటు ధరలపై సరైన ఆధారిత విధానాలు లేకపోవడంపై పోరాడుతున్నారు. ఈ నేపథ్యంలోనే బంద్‌కి పిలుపునిచ్చారు.







ఈ క్రమంలో బస్సుల రాకపోకలను నేతలు అడ్డుకున్నారు. ఆర్టీసీ డిపో వద్దకు పోలీసులు భారీగా చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న జోగు రామన్నతో సహా పలువురు నేతలను అరెస్టు చేశారు. జోగురామన్న తమ పోరాటాన్ని విస్తృతం చేయడంలో భాగంగా ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు మీడియాతో మాట్లాడారు. అన్నదాతలకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రస్తుత విధానాలకు వ్యతిరేకంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. రైతన్నల సమస్యలను గుర్తించి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యలపై తాము

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# సవాళ్లతో ఎంతకాలమీ మోసాలు !

ప్రభుత్వాలు నడపడమంటే సవాళ్లు విసురుకోవడంలా ఉంది. కృష్ణా,గోదావరి జలాలపై తెలంగాణలో రాజకీయం తారాస్థాయికి చేరింది. అసెంబ్లీలో ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే..దానిని బహిష్కరించి, అసెంబ్లీకి రాకుండాపోయిన బిఆర్ఎస్ ఆదివారం ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఎవరి కోసం అన్నది చెప్పాలి. అసెంబ్లీలో చర్చించాల్సిన విషయంపై పార్టీ ఆఫీసులో కూర్చుని కాకమ్మ కబుర్లు చెప్పడం ఎవరిని మోసం చేయడానికి అన్నదే ప్రశ్న. అదే విషయం అసెంబ్లీలో ఎందుకు చెప్పలేక పోయారు. గత పదేళ్లలో చేసిన దుర్మార్గాలను కప్పిపుచ్చి, తెలంగాణ ప్రజలక చేసిన ద్రోహాన్ని మరచి పోయి, తెలంగాణను దోచుకుని అప్పులకుప్ప చేసిన బిఆర్ఎస్ ముందు..పదేళ్ల పాపాలపై చర్చించాలి. ప్రజలకు సమాధానం చెప్పాలి. తప్పులు చేయడం, అప్పులు చేయడం సవాళ్లు విసురుకోవడం అన్నది పరిపాటిగా మారింది. ఇది కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ వ్యవహారం కాదు. ఇది తెలంగాణ ప్రజల వ్యవహారం. ఇరు పార్టీలు సవాళ్లతో సాగడం వల్ల నష్టపోయేది ప్రజలు తప్ప వీరు కాదని గుర్తించాలి.

ఉచిత పథకాలు, సంక్షేమం పేరుతో ఖజానాను లూటీ చేయడంలో ఇద్దరూ పోటీ పడ్డారు. అప్పుడు బిఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ పోటీ పడుతూనే ఉంది. రాష్ట్రంలో కనీసం కొత్తగా రోడ్లు లేకున్నా దెబ్బతిన్న రోడ్డు వేయకుండా చోద్యం చూస్తున్నారు. కాళేశ్వరం, దరణి, ఫోన్ ట్యాపింట్ కేసుల్లో రెండేళ్లు గడిచినా గుండుసూది మొనంత కూడా ముందుకు సాగడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఆర్థిక పరిస్థితిపై అవగాహన లేకుండా హామీలు ఇచ్చి, ఇప్పుడు ఆ హామీలను అమలు చేయలేక దిక్కులు చూస్తోంది. దీంతో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. అయితే, ఈ విషయంలో ఆ పార్టీని తప్పు పట్టాల్సింది కూడా లేదు. నాడు కేసీఆర్ అయినా, నేడు రేవంత్ రెడ్డి అయినా తమ సొంత ఆస్తులు అమ్మి పథకాలను అమలు చేయడం లేదు. అందుకే హామీలపైనా సవాళ్లు విసురుతున్నారు.ఈ ఇరువురు కూడా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్న తీరు దారుణం కాక మరోటికాదు. జీతాలకు కూడా సక్రమంగా లేని దుస్థితికి తెలంగాణను తీసుకుని వచ్చారు.. అందుకే ప్రజలు కూడా గత కొన్నేళ్లుగా అమలవుతున్న పథకాలను తమ హక్కుగా భావిస్తున్నారు. ఉచిత పథకాలకు ప్రజలు బానిసలు కావడంతో వీరి ఆటలు సాగుతున్నాయి. అధికారం నిలబెట్టుకోవడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు.ఎన్నికల రేసులో వెనుకబడి పోకూడదని రాజకీయ పార్టీలు పథకాల ప్రకటనలో పోటీ పడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇది చూడవచ్చు. అప్పుల కారణంగా అవసరమైన మౌలిక వసతులు ఏమాత్రం మెరుగుపడ్డం లేదు. రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది. తెలంగాణకు అయినా, ఆంధ్రప్రదేశ్‌కు అయినా ఇంతకన్నా తలవంపు మరోటి ఉండదు. ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధులు ఉండవు. సంక్షేమ వసతి గృహాల మెస్ బిల్లులు కూడా సకాలంలో చెల్లించరు. దీంతో ఆహార నాణ్యత లోపిస్తోంది. ప్రభుత్వ ఆస్పత్రులలో సిబ్బంది కొరత ఉండనే ఉంది. అత్యవసరమైన మందులు ఉండవు. ఇలా చెప్పుకొంటూ పోతే లెక్కలేదు. ఇవన్నీ ఇప్పుడు అధికారం కోల్పోయిన బిఆర్ఎస్, వైకాపాలకు విమర్శల అస్త్రాలకుగా మారాయి. తాము అధికారంలో ఉన్నప్పుడు ఈ రంగాలను ఉద్ధరించినట్లు మాట్లాడుతున్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు కూడా పేరుకుపోతున్నాయి. పదవీ విరమణ సందర్భంగా ఉద్యోగులకు చెల్లించాల్సిన మొత్తాలను చెల్లించలేక పదవీ విరమణ వయసు పెంచుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇవే పరిస్థితులు దాపురించాయి. సూపర్ సిక్స్ అమలు చేయడం లేదుని కూటమిపై మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఒత్తిడి తెస్తున్నారు. నిన్నటిదాకా జగన్‌రెడ్డి అప్పులు చేయడం, తాకట్టు పెట్టడం చేశారు. ఇప్పుడు చంద్రబాబు అదే పని చేస్తారు. అంతిమంగా మునిగిపోయేది రాష్ట్రమే. చంద్రబాబు కంపెనీలుగానీ, జగన్‌రెడ్డి కంపెనీలుగానీ ఆ నష్టాలను భరించవు. ఈ ఇద్దరు తమ వ్యాపారాల నుంచి ప్రజలకు పంచరు. రెండు రాష్ట్రాల్లోనూ ప్రభుత్వాలు చెల్లించాల్సిన బకాయిలు లక్షల కోట్లకు చేరాయి. చిన్నా చితకా పనులు చేసిన వారు సకాలంలో బిల్లులు పొందలేక నలిగిపోతున్నారు. ఇప్పుడు బిల్లులు చెల్లించడానికి కూడా కమిషన్లు తీసుకోవడం ప్రారంభించారన్న విమర్శలు వస్తున్నాయి. ఒకరిద్దరు మంత్రులు అదేపనిగా వసూళ్ల దందాకు తెరలేపారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఇటీవల ఆరోపించారు.



వారిపై నిఘా పెట్టామన్నారు. సంక్షేమం పేరిట పంపకాలకు పాల్పడుతూ మరో వైపు అవినీతికి గేట్లు ఎత్తుతున్నారు. ఈ అవినీతి సొమ్ములో కొంత మొత్తాన్ని ఎన్నికల సమయంలో ప్రజలకు పంచుతున్నారు. రైతులకు ఉచిత విద్యుత్, ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అమలు చేసినా ఫలితం దక్కడం లేదు. అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసినా, బటన్లు నొక్కినా 2024 ఎన్నికల్లో జగన్‌రెడ్డికి 11 సీట్లు మాత్రమే వచ్చాయి. తెలంగాణలో కేసీఆర్‌ను గానీ, ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డిని గానీ సంక్షేమ పథకాలు కాపాడలేదు. ఈ వాస్తవాన్ని విస్మరించిన ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2024లో 'సూపర్ సిక్స్' పేరిట సరికొత్త హామీలు ఇచ్చారు. వృద్దాప్య పెన్షన్ల మొత్తాన్ని ఏకంగా నాలుగు వేలకు పెంచారు. వాటిని పంచడానికి హెలికాప్టర్లు వేసుకుని ఊరేగుతున్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించగా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తోందని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా నాడు జగన్మోహన్ రెడ్డి పది లక్షల కోట్లు అప్పులు చేశారని తెలుగుదేశం పార్టీ విమర్శించగా, ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న అప్పులు చూసి జగన్ అండ్ కో గుండెలు బాదుకుంటున్నారు. ప్రభుత్వాలకు ఆదాయం ఇబ్బడి ముబ్బడిగా పెరిగి నిధులు మూలుగుతుంటే ప్రజలకు పంచి పెట్టడంలో తప్పు లేదు. కానీ అప్పులు చేసి పథకాలు అమలు చేయడం, చేయని వాటిపై సవాళ్లు విసరడం మామూలయ్యింది. సవాళ్ల ప్రజలను మభ్య పెట్టలేరు. ప్రజలు చైతన్యం అయితే తప్ప ఈ దుర్మార్గాల నుంచి బయటపడలేము.

## నిజాంపేట్ సర్కిల్-58 పరిధిలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్



కుత్బుల్లాపూర్/ అక్షరకలం

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహిస్తున్న పారిశుధ్య స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మంగళవారం నిజాంపేట్ సర్కిల్‌ఉ58 పరిధిలోని రాజధాని స్కూల్ రోడ్, వార్డు నెం. 275 (బండారి లేఔట్), వార్డు నెం. 273 (నిజాంపేట్) ప్రాంతాల్లో విస్తృతంగా పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సాబిర్ అలీ క్షత్రస్థాయిలో పర్యటించి... ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల సమీపంలో పేరుకుపోయిన చెత్త వ్యర్థాలను పూర్తిస్థాయిలో సిబ్బందిచే తొలగింపజేశారు. చెత్త వ్యర్థాల పాయింట్లను గుర్తించి శుభ్రపరిచారు. పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడంతో ప్రజారోగ్య పరిరక్షణకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని డిప్యూటీ కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ (ఎస్.డబ్ల్యూ.ఎం), ఏ.ఈ (ఎస్.డబ్ల్యూ.ఎం), ఇంచార్జ్ ఏ.ఎం.సి.లు, మునిసిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని సహకరించారు.

## ఐమాక్స్ లైట్లు ఏర్పాటుకు భూమి పూజ.



(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,06)

మరికల్: ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి నిధుల తో మరికల్ మండల కేంద్రంలోని మాధవరం గ్రామానికి ఐమాక్స్ లైట్లు ఇవ్వడంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాయని వారన్నారు. గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంద్రమ్మ ఇల్లు పథకం ద్వారా చాలామంది లబ్ధి పొందుతున్నారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రాయపల్లి మొగులన్న, మాజీ సర్పంచ్ దస్తప్ప, బాలస్వామి, మూర్తి, మోహన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, తదితర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల..... సర్పంచ్ ,వార్డు సభ్యుల ఖర్చుల వివరాలు అందజేయాలి

– మరికల్ మండల అధికారి జి .రామ్ గోపాల్....

(అక్షర కలం,నారాయణపేట, జిల్లా ప్రతినిధి,జనవరి 06) ,



నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని గతం నెలలో జరిగిన స్థానిక ఎన్నికల్లో పోటీచేసిన సర్పంచ్, గ్రామ వార్డు సభ్యుల ఎన్నికల ఖర్చుల రసీదులతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 27 వరకు నివేదికలను అందజేయాలని మరికల్ మండల అధికారి జి .రామ్ గోపాల్ తెలిపారు. మంగళవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరికల్ మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన గెలిచిన అబశ్రీశ్రీసర్పంచులు, ఓడిన సర్పంచులు, అదేవిధంగా గెలిచిన వార్డు సభ్యులు ఓడిన వార్డు సభ్యులు ఖర్చు చేసినా మసీదులతో పాటు పూర్తి వివరాల నివేదికలను ఈనెల 27 వరకు అందజేయాలన్నారు. లేనియెడల ఖర్చు చేసిన పూర్తి వివరాలను ఇవ్వకపోతే ఏ ఎన్నికల్లో పోటీ చేసే అర్హత మూడు సంవత్సరాల వరకు కోల్పోతారని ఆయన హెచ్చరించారు. మరికల్ మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన గెలిచిన సర్పంచులు ఓడిన సర్పంచులు, గెలిచిన వార్డు సభ్యులు ఓడిన వార్డు సభ్యులు తప్పనిసరిగా ఖర్చుల వివరాల పూర్తి వివరాలను మరికల్ ఎంపిడిఓ కార్యాలయంలో అందజేయాలని ఆయన వివరించారు.

## సాధారణ కుటుంబంలో జన్మించి తెలంగాణ రాష్ట్ర ఏబీవీపీ కార్యవర్గ సభ్యుడిగా ఉదయ్ కిరణ్ ఎన్నిక.....

కొల్చారం, డిసెంబర్06(అక్షర కలం):-

మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన సాధారణ కుటుంబంలో జన్మించిన వడ్ల మంజుల, వడ్ల నాగేష్ దంపతుల కుమారుడు ఉదయ్ కిరణ్ తెలంగాణ రాష్ట్ర ఏబీవీపీ కార్యవర్గ సభ్యుడిగా, 44వ రాష్ట్ర మహాసభలో ఉదయ్ కిరణ్ ఎంపికయ్యాడు. ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అప్పగించిన రాష్ట్ర శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తానని, తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని ఉదయ్ కిరణ్ తెలిపారు.



## ఏబీవీపీ రాష్ట్ర ఎస్. ఎఫ్. డి. కోకన్వీనర్ గా కొంపల్లి సూర్య

అక్షర కలం : చిట్యాల



ఈ నెల 3,4,5 తేదీలలో శంషాబాద్లో జరిగిన ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల్లో ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు డా. రావుల కృష్ణ నూతన కార్యవర్గంను ప్రకటించారు. ఈ కార్యవర్గంలో నల్గొండ జిల్లా చిట్యాల పట్టణానికి చెందిన కొంపల్లి సూర్య కు రాష్ట్ర స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ కో కన్వీనర్ గా నియమించారు. కొంపల్లి సూర్య ప్రస్తుతం మహత్మ గాంధీ యూనివర్సిటీ లో పీజీ చేస్తున్నారు , గతంలో కొంపల్లి సూర్య ఏబీవీపీ చిట్యాల పట్టణ కార్యదర్శిగా, మహత్మా గాంధీ యూనివర్శిటీ వైస్ ప్రెసిడెంట్ గా పనిచేశారు. ఈ సందర్భంగా కొంపల్లి సూర్య మాట్లాడుతూ తన పై నమ్మకంతో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం అయిన ఏబీవీపీ లో రాష్ట్ర స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ కో కన్వీనర్ గా నియమించి రాష్ట్ర అధ్యక్షులు డా. రావుల కృష్ణ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో మరియు విద్యార్థులలో జాతీయవాదం పెంచడానికి కృషి చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా కొంపెల్లి సూర్య కు పలువురు అభినందనలు తెలిపారు

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

అక్షర కలం : చిట్యాల



నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పలు పాఠశాలలలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం కిరణ్ కుమార్ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు ప్రమాదాలలో అత్యధికంగా తలకు దెబ్బ తాకడం ద్వారానే మరణిస్తున్నారని, హెల్మెట్ పెట్టుకుని ప్రయాణిస్తే మరణాల సంఖ్య తగ్గుతుందన్నారు. కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు పెట్టుకుంటే ఎయిర్ బ్యాగుల వల్ల ఉపయోగం అన్నారు. రోడ్డుపై ప్రయాణించే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాల్ని పాటించాలని సూచించారు. విద్యార్థులంతా తమ కుటుంబ పెద్దలకు రోడ్డు భద్రత విద్య గురించి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమం అయిపోయిన అనంతరం విద్యార్థులు ఎంతో గట్టిగా చప్పట్లు కొట్టడంతో వెహికల్ ఇన్స్పెక్టర్ స్పందిస్తూ ఎన్నిసార్లు చప్పట్లు కొట్టారో అంతా మందికి రోడ్డు భద్రత విద్య గురించి తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్: ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



మధ్యాహ్నం మంగళవారం సమయంలో రఘునాథపాలెం పోలీసుల ఆధ్వర్యంలో కోయచిలక క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ఆటో లో వస్తున్న వారు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా ఆటోను వెంబడించి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని విచారించగా మూడు రోజుల క్రితం 02.01.2026న రేగులచిలక గ్రామ పరిధిలో తెల్లబోయిన రాంబాబు ఇంటిలో మధ్యాహ్నం సమయంలో ముందస్తు పదకం ప్రకారం ముదిగొండ మండలం, ముత్తారం గ్రామానికిన్ చెందిన లంజపల్లి శేకర్ ఏ టోనీ, రేగులచేలక గ్రామానికి చెందిన జంగా వెంకన్న మరియు కోయచేలక గ్రామానికి చెందిన కొరకొప్పుల నవీన్ అనుముగ్గురు వ్యక్తులు రాంబాబు ఇంటికి వెళ్లి తలుపులు పగలగొట్టి ఇంటిలోకి వెళ్లి బీరువా పగలగొట్టి అందులోని రూ.7,30,740/- లక్షల విలువ గల 114 గ్రాముల బరువు గల బంగారపు వస్తువులు దొంగిలించగా , వారి వద్ద నుండి ఈ రోజు 7,30,740 లక్షల విలువగల బంగారు నగలు, ఒక ఆటో ని స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగినది.

## సకాలంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 06 అక్షర కలం

పెద్దపల్లి జిల్లాలో విద్యాశాఖలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా శాఖ లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా జిల్లాలో మంజూరైన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీ లలో మంజూరు చేసిన వివిధ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని అన్నారు.జిల్లాలో చేపట్టిన పీఎం శ్రీ పాఠశాల అభివృద్ధి పనులు, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, 10 కోట్ల రూపాయలతో గోదావరిఖని లోని శాతవాహన యూనివర్సిటీ అడ్మిన్ బ్లాక్ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. శాతవాహన యూనివర్సిటీ అడ్మిన్ బ్లాక్ రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. అభివృద్ధి పనులకు క్షత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, నిర్మాణ పురోగతి వివరాలను నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూముల బదలాయింపు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.ఎం. షేక్, టీ.జి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి. ఈ.ఈ.అశోక్ కుమార్,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఈగిల్ టీమ్ దాడులు

### 10 కిలోల గంజాయిని స్వాధీనం

హైదరాబాద్

డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసులు చర్యలు చేపడుతున్నప్పటికీ తరచూ ఎక్కడో ఒకచోట డ్రగ్స్ కలకలం రేపుతూనే ఉన్నాయి. పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తూ కట్టడి చేస్తున్నప్పటికీ హైదరాబాద్ లో డ్రగ్స్ దందాకు అడ్డుకట్ట పడటం లేదు. హైదరాబాద్ లో ఈగల్ ఫోర్స్, ఎస్ఆర్ నగర్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. నేచర్ క్యూర్ హాస్పిటల్ రైల్వే స్టేషన్ దగ్గర రూ. ఐదు లక్షల విలువజేసే 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు డ్రగ్స్ సప్లై చేస్తున్న మైనర్ ను అరెస్ట్ చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న మైనర్ బాలుడు ముంబై డ్రగ్ సిండికేటర్లకు డ్రగ్ ట్రాన్స్పోర్టర్ గా పని చేస్తున్నట్లు గుర్తించారు పోలీసులు. ఆర్థికంగా బలహీనుడైన బాలుడిని వినియోగించుకొని ముంబై ముఠా డ్రగ్స్ దందా చేస్తున్నట్లు తెలిపారు పోలీసులు. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తుండగా పక్కా సమాచారంతో తనిఖీలు నిర్వహించిన పోలీసులు మైనర్ ను అదుపులోకి తీసుకున్నారు. 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని మైనర్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు అతన్ని ఎస్ఆర్ నగర్ పోలీసులకు అప్పగించారు. ఆఖా చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఎస్ఆర్ నగర్ పోలీసులు. పరారీలో ఉన్న ముంబై డ్రగ్ సరఫరాదారుల కోసం ఈగల్ టీం గాలింపు చేపట్టింది .

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ప్రపంచ పోలీసుగా అమెరికా పెత్తనం

**అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమలను తిప్పి కొట్టాలి**

**వెనిజులా పై దాడిని ఖండించని మోడీ**

**ఖండించకపోవడం అంటే సామ్రాజ్యవాదానికి మొకరిల్లడమే**

**ఉపాధి హామీకి గాడ్సే పేరును పెట్టాలనుకున్నారు**

**కూలీలకు 60 రోజుల పని కూడా దొరకడం లేదు**

**రాష్ట్రంలో అమలు కాని హామీలు**

**రేవంత్ రెడ్డి ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు అమలు**

**కోసం ప్రతిపక్షలను కలుపుకొని పోవాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

ప్రపంచ న్యాయవ్యవస్థను తానే నడుపుతున్నట్లుగా ప్రపంచ పోలీసు గా అమెరికా పెత్తనం సాగిస్తుందని అమెరికాకు మాదకద్రవ్యాలను సరఫరా చేస్తుందనే నెపంతో వెనిజులా అధ్యక్షులు మదురో దంపతులను కిడ్నాప్ చేసి అరెస్ట్ చేసి అమెరికా న్యాయస్థానంలో ఐక్యరాజ్యసమితి అనుమతి లేకుండా విచారణ చేపట్టడాన్ని అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమలను తిప్పి కొట్టాలని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీపిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఏం ఎస్ గార్డెన్ లో సిపి ఐ ఎం పార్టీ జిల్లా విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ చట్టాలను అతిక్రమించి వెనుజుల అధ్యక్షలు దంపతులను కిడ్నాప్ చేయడం దుర్మార్గపు చర్య అని పేర్కొన్నారు. వాస్తవానికి వెనిజులాలో ప్రపంచంలోనే 20శాతం సమరం సరఫరా చేసే నిక్షపాలు ఉన్నాయి. వాటిని కొల్లగొట్టుకునేందుకు అనేక సంవత్సరాలుగా ఒత్తిడి తీసుకొచ్చారు. ఆ ఒత్తిళ్లకు భయపడని వెనుజుల ను ఇబ్బంది పెట్టి అమెరికాకు సహకరించకపోతే ఇంతకంటే ఎక్కువ నష్టపోవాల్సి వస్తుందని సంకేతాలు అమెరికా ఇస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అట్లాగే ఆదేశమే కాకుండా క్యూబా, మెక్సికో కొలంబో ల కు కూడా ఇదే గతి పడుతుందని పేర్కొంటుంది. ప్రపంచ దేశాలకు తానే పోలీసు అని తాను ఏది చెప్తే అదే వినాలి అనే విధంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. అమెరికా వ్యవహారాన్ని సిపిఎం వ్యతిరేకిస్తుందని అధ్యక్షని విడుదల చేయాలని డిమాండ్ చేస్తుందని తెలిపారు. ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలి అని కోరారు. ఇలాంటి చర్యలను యావత్ తెలంగాణ భారత దేశ ప్రజలు వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. భారతదేశ ప్రధానికి సైతం ట్రంప్ హెచ్చరిక చేశారు. రష్యా నుంచి చమరు కొనుగోలు చేయడం ఆపాలని లేకపోతే నాకు సంతోషం కలగదు. నాకు సంతోషం కలిగించే విధంగా మోడీ వ్యవహరించాలని హెచ్చరించారు. రష్యా దగ్గర తక్కువ ధరకు కొనుగోలు చేయడం మానేసి అమెరికా సూచించిన దగ్గర కొనుగోలు చేయాలని ట్రంపు ఉద్దేశం అని పేర్కొన్నారు. లేకపోతే మళ్లీ టారిఫ్ లు విధి స్తానని బెదిరింపులకు పాల్పడుతున్నారని చెప్పారు. ఒకవైపు దేశ అధ్యక్షలను కిడ్నాప్ చేస్తూనే మరోవైపు మన దేశ పాలన చేసేవారిని బెదిరిస్తున్నాడు. భారత



ప్రధాని మోడీ వెనిజులా దాడి పై గాని అమెరికా వ్యవహారంపై ఖండించడం లేదన్నారు. అమెరికాకు ఏజెంట్ గా వ్యవహరించాలని ట్రంప్ కోరుకుంటున్నాడు. అతనికి సహకరించే విధంగా ప్రధాని మోడీ మౌనంగా సానుకూలంగా ఉండే విధంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. మా దేశ వ్యవహారాలపై జోక్యం చేసుకోవడానికి మీరు ఎవరని పాకిస్తాన్ మరో దేశం హెచ్చరించినట్లు అమెరికాను మోడీ ఎందుకు హెచ్చరించడం లేదని ప్రశ్నించారు. సామ్రా జ్యవాదమైన దేశాలు ఏ దేశం పైన దాడి చేస్తే ఖండించాల్సిన బాధ్యత ఉంది. మోడీ ఖండించక పోవడం అంటే సామ్రాజ్యవాదానికి మొకరిల్లడమే, అమెరికాకు ఏజెంట్ గా పని చేయడమే అని చెప్పారు. ఇంత పెద్ద జనాభా కలిగిన దేశానికి అవమానకరమని ఇప్పటికైనా దేశ ప్రధాని స్పందించి ఖండించాలని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రకటనలు చేయాలన్నారు. అమెరికా మన దేశంపై టారిఫ్లు, బెదిరింపులకు వ్యతిరేకంగా ప్రతిఘటించాలని సిపిఎంగా డిమాండ్ చేశారు.

# రాజన్న ఆలయ మాజీ ప్రధానర్చకులు మృతి

**తీవ్ర సంతాపం తెలిపిన బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**వేములవాడ, అక్షర కలం**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విశ్రాంత ప్రధాన అర్చకులు, స్థానాచార్యులు శ్రీ అప్పాల భీమాశంకర్ మృతి చెందారు. ఆయన మరణంపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన సంతాపం తెలియజేశారు. రాజన్న ఆలయానికి భీమాశంకర్ చేసిన సేవలు మరువలేనివి కొనియాడారు. గతంలో తాను వేములవాడ రాజన్న ఆలయాన్ని సందర్శించినప్పుడు దగ్గరుండి పూజ కార్యక్రమాలు నిర్వహించారని కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం రాజన్న భక్తులకు, వేములవాడ ప్రాంతానికి తీరనిలోటని అన్నారు. భీమాశంకర్ గారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# తీవ్రం అవుతున్న పిచ్చికుక్కల బెడద

**భైంసాలో ఒక్కరోజే 50 మందిపై దాడి**

**నిర్మల్, అక్షర కలం**

కుక్కల స్వైర విహారంతో జనం బెంబేలెత్తి పోతున్నారు. అవి దాడి చేసినప్పుడు హడావిడి చేస్తున్న అధికారులు తరవాత మరిచి పోతున్నారు. గ్రామం నుంచి పట్టణం వరకు కుక్కల బెడద తీవ్రం అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తాజా నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో ఓ పిచ్చి కుక్క బీభత్సం సృష్టించింది. సోమవారం ఒక్కరోజే 50మందిపై దాడిచేసి గాయపరిచింది. ఈ పిచ్చికుక్క దాడిలో నలుగురు చిన్నారులు, 20 మంది మహిళలు, 26 మంది పురుషులు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ ఘటనతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భైంసా ప్రభుత్వ ఆస్పత్రిలో కుక్క కాటు బాధితులు భారీగా చేరారు. ఆస్పత్రి వైద్యులు తక్షణం మెడికల్ సహాయం అందిస్తున్నారు. పిచ్చి కుక్కలను పట్టుకోవడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి సరైన పరిష్కారం రాలేదని ఆవేదన చెందుతున్నారు. శునకాల దాడులతో తీవ్ర భయాందోళన చెందుతున్నామని వాపోయారు. తమ ప్రాణాలను కాపాడటానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకునేలా చర్యలు

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**గ్రామాల్లో ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాల పై అవగాహన కల్పించాలి**

**ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి , జనవరి 06 అక్షర కలం**



జిల్లాలోని అనాథ , పాక్షక అనాథ పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో ఉన్న అనాథ, పాక్షక అనాథ పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలల్లో చదువుకునేలా చర్యలు చేపట్టి, పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పాఠశాలల్లో పేరేంట్ టీచర్స్ మీటింగ్ కు సంక్షమ శాఖ తరపున ఎవరైన హాజరయ్యేలా చూడాలని అన్నారు. అనాథ పిల్లల తల్లి తండ్రుల పేరు మీద ఏవైనా ఆస్తులు ఉంటే అన్యాక్రాంతం కాకుండా పిల్లలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా సంక్షమ శాఖ నుంచి వచ్చే అనాథ, పాక్షక అనాథ బాలికల జాబితా ను ఆమోదించి కేజిబీవీల లో, గురుకులాలో సీట్లు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. బాలల సదనం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పిల్లలు పాఠశాల నుంచి వచ్చిన తర్వాత స్నాక్స్ అందించడం, ఎంగేజ్ చేయడం వంటి ప్రతి అంశాన్ని పర్యవేక్షంచాలని అన్నారు. బాలల సదనం లో పిల్లలకు మంచి ఆహారం మేన్యూ ప్రకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. బాలల సదనం లో పిల్లలు ఎవరు కింద నిద్రపోకుండా బెడ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. చదువు ముగిసిన అనాథ పిల్లలు ఏం చేస్తున్నారు అనే అంశం ట్రాక్ చేయాలని అన్నారు. అనాథ పిల్లలు ఎవరికైనా ఏ.టీ.సీ. కోర్సులలో ఆసక్తి ఉంటే నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. చైల్డ్ కేర్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు వచ్చే ప్రతి ఫిర్యాదు అటెండ్ కావాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా పిల్లలు భిక్షటన చేస్తూ కనిపించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైల్వే స్టేషన్, దేవాలయాలు, బస్టాండ్, జన సంచారం అధికంగా ఉన్న ప్రాంతాలలో రెగ్యులర్ తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో అనాథ ఆశ్రమాలు, వృద్దాశ్రమాలను అనుమతి లేకుండా నడపడానికి ఆస్కారం లేదని అన్నారు. రిజిస్ట్రేషన్ చేయకుండా నడిపే ఆశ్రమాలకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాల పై అవగాహన కల్పించాలని, అనాథ పిల్లలు, పాక్షక అనాథ పిల్లల, బాల్య వివాహాలు సమాచారం ప్రజల నుంచి మనకు నేరుగా వచ్చేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ బాల్యవివాహాలు జరగడానికి వీలు లేదని అన్నారు. జిల్లాలో జరిగే ప్రతి అబార్షన్ కేసు ట్రాక్ చేయాలని అన్నారు. ఆడపిల్ల పుడుతుంది అనే కారణంతో జరిగే అబార్షన్ లను నిలువరించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండకు నూతన జెర్సీ

**మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా ప్రస్థానం**

**మహానగరంగా మారిన నల్గొండ**

**అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం**

**మున్సిపల్ కార్పొరేషన్‌గా ప్రభుత్వం అధికారిక ప్రకటన**

**మారిన హెూదా.. పెరగనున్న నిధులు**

**నల్గొండ రూపురేఖలు మార్చనున్న కార్పొరేషన్ నిర్ణయం**

**ప్రజలతోపాటు నేతల్లోనూ నూతన జోష్**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

నల్లగొండ మున్సిపాలిటీ మహానగరంగా రూపుదిద్దుకుంది. దాదాపు 85 ఏండ్ల క్రితం 12 వార్డులతో గ్రేడ్ 3 మున్సిపాలిటీగా ప్రస్థాన మొదలుపెట్టిన నల్లగొండ ఎట్టకేలకు కార్పొరేషన్ గా అప్గ్రేడ్ అయ్యింది. 1941లో కేవలం 12 వార్డులతో మొదలై, 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో



నల్లగొండ పట్టణం స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా రూపుదిద్దుకుంది. తాజాగా నల్లగొండ మున్సిపాలిటీ కార్పొరేషన్ గా రూపుదిద్దుకుంది. నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా మార్చేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కంకణం కట్టుకున్నారని చెప్పాలి. నిజానికి యావత్ తెలంగాణలో కార్పొరేషన్ లేని జిల్లా ఏదైనా ఉందంటే.. అది ఒక్క ఉమ్మడి నల్లగొండ జిల్లాననే చెప్పాలి. గత సర్కారు హయాంలో 2018 నల్లగొండను కార్పొరేషన్ గా చేయాలని అప్పటి ప్రభుత్వం భావించింది. కానీ సరిపడా జనాభా లేకపోవడంతో చుట్టూ 10 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలను నల్లగొండ మున్సిపాలిటీలో విలీనం చేసి కార్పొరేషన్ గా చేయాలని సంకల్పించింది. నల్లగొండ మండలంలోని కొత్తపల్లి, అన్నపర్తి, చందనపల్లి, దండెంపల్లి, దుప్పలపల్లి, కంచనపల్లి గ్రామాలు, తిప్పర్తి మండలంలోని దుప్పలపల్లి గ్రామాలను తీసుకుని కార్పొరేషన్ గా కార్పొరేషన్గా రూపుదిద్దాలని ప్రయత్నించింది. కానీ ఆయా గ్రామాల ప్రజలు మమ్మల్ని వీలినం చేయొద్దంటూ పెద్దఎత్తున నిరసన తెలిపారు. దీంతో అప్పటి ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది.

## పంతం నెగ్గించుకున్న మంత్రి....

నల్లగొండ మున్సిపాలిటీలో ప్రస్తుతం 2.50 లక్షల వరకు జనాభా ఉన్నట్టు అధికారుల అంచనా. 2022లోనే నిర్వహించిన ఓ సర్వే ప్రకారం 2.25 లక్షల జనాభా ఉన్నట్టు తెలిందీ. ఈ మూడేండ్ల కాలంలో మరో 10వేల మంది జనాభా పెరిగే అవకాశం ఉన్నట్టు సమాచారం. దీంతో ఏ గ్రామాలను విలీనం చేయకుండానే కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు వీలుచిక్కింది. దీంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండను కార్పొరేషన్ గా అప్ గ్రేడ్ చేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగానే తాజాగా అసెంబ్లీలో నల్లగొండ కార్పొరేషన్ అప్గ్రేడ్ బిల్లును ఆమోదించారు. దీంతో నల్లగొండ మున్సిపాలిటీవాసులతో పాటు నేతల్లోనూ రాజకీయ సరికొత్త జోష్ కన్పిస్తోంది. కౌన్సిలర్ల స్థాయి నుంచి కార్పొరేటర్లుగా మారడంతో పాటు మున్సిపల్ చైర్మన్ నుంచి మేయర్ పదవికి అప్గ్రేడ్ కానుండడంతో రాజకీయ నిరుద్యోగులకు కాంగ్రెస్ సర్కారు నిర్ణయం వరంగా మారనుందనే చెప్పాలి.

## పెరగనున్న డివిజన్లు..

## మారనున్న హద్దులు..

నల్లగొండ స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీలో ప్రస్తుతం 48 వార్డులు ఉన్నాయి. అయితే ఈ 48 వార్డులను 50 డివిజన్లుగా విభజించే అవకాశం ఉంది. మొదటి 24 వార్డుల నుంచి అదనంగా ఒక డివిజన్, 24 వార్డుల నుంచి 48 వార్డుల వరకు మరో డివిజన్ పెంచనున్నారు. దీంతో నల్లగొండ కార్పొరేషన్ మొతం 50 డివిజన్లు ఏర్పాటు కానున్నాయి. అందుకోసం 5




నుంచి 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న పరిధిని మహానగరంగా మార్చనున్నారు. దీంతో ప్రస్తుతం నల్లగొండ మున్సిపాలిటీలో ఉన్న వార్డుల రూపురేఖలు మారనున్నాయి. కొత్త హద్దులతో డివిజన్లు ఏర్పాటు అవ్వనున్నాయి. ఇదే జరిగితే.. కొన్ని వార్డులను ఇప్పటివరకు అంటిపెట్టుకుని వచ్చే ఎన్నికలే లక్ష్యంగా పనిచేసిన లీడర్లకు నష్టం వాటిల్లనుంది. వార్డుల రూపురేఖలు మారితే.. డివిజన్లు విస్తరించడంతో పాటు హద్దులు మారడం వల్ల ఓటర్లు తారుమారు కానున్నారు. దీంతో ఆయా డివిజన్లలో మళ్లీ మొదటి నుంచి గ్రౌండ్ వర్క్ చేసుకోవాల్సి వస్తుందనే ప్రచారం లేకపోలేదు. కానీ కొంతమంది లీడర్లకు మాత్రం డివిజన్లు మారితే ప్రయోజనకరంగా ఉండనుంది. ఇదిలావుంటే ఒక్కో డివిజన్లో 3 వేల నుంచి 3500 మంది వరకు ఓటర్లు ఉండనున్నారు. ఏదీఏమైనప్పటికీ నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా చేయించడంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పంతం నెగ్గించుకున్నారని చెప్పడంలో సందేహం లేదు.

## కార్పొరేషన్ చేసిన ఘనత మంత్రి కోమటిరెడ్డిదే.....

**(పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి)**

నల్గొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా చేయడంతో మరింత అభివృద్ధి చెందడంతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు



అందుతాయని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. నల్గొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా చేస్తూ అసెంబ్లీలో ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్లెక్సీ లకు పాలాభిషేకం చేశారు. స్వీట్లు పంచి పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా చేసిన ఘనత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికే దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. నల్గొండ మున్సిపాలిటీ కార్పొరేషన్ కావడంతో రాష్ట్రంతో పాటు కేంద్రం నుంచి ఎక్కువ నిధులు వస్తాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు, వ్యాపారులకు మేలు జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు హెచ్ఆర్ ఏ పెరుగుతుందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో నల్లగొండ అభివృద్ధి గురించి పట్టించుకోలేదన్నారు. హంగు, ఆర్భాటాలు తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఆరోపించారు. నల్లగొండ పట్టణంలో ఇప్పటికే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులు జరుగుతున్నాయని తెలిపారు. అభివృద్ధి పనులు జరుగుతున్నప్పుడు ప్రజలకు కొన్ని ఇబ్బందులు ఏర్పడతాయని, ఆ తర్వాత ఎంతో మేలు జరుగుతుందన్నారు. నల్లగొండ పట్టణంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి అంతా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కృషితోనే జరిగిందన్నారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో నల్లగొండలో కాంగ్రెస్ జెండా ఎగరాలన్నారు. అన్ని డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నల్గొండ మున్సిపాలిటీ కార్పొరేషన్ కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ తరఫున పట్టణ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో పాటు పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం

## అందుకు అనుగుణంగా పెట్టుబడులకు ప్రోత్సాహం

## మండలిలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. శాసనమండలిలో ఆయన మాట్లాడారు. పెట్టుబడిదారులకు సులువుగా ఉండే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానాన్ని తీసుకొచ్చా మన్నారు. తెలంగాణ రైజింగ్ సదస్సులో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఈనెల 19న మరోసారి వరల్డ్ ఎకనమిక్ సమిట్‌కు వెళుతున్నామని, భారీగా పెట్టుబడులు తీసుకొస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. హ్యూసెంట్రియో, సిస్టా ఐటీ సంస్థల ద్వారా వెయ్యి చొప్పున ఉద్యోగాలు వస్తాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. జాబ్ క్యాలెండర్ విషయంలో సామాజిక అంశం పరిశీలిస్తున్నామని అన్నారు. ఉబెర్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని.. త్వరలో ఏర్పాటు చేస్తుందని, కాగ్నిజెంట్ సంస్థ ద్వారా 5 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని తెలియజేశారు. పోచారం ఇన్ఫోసిస్ సంస్థ విస్తరణ ద్వారా 17 వేల మంది ఉపాధి, విప్రో సంస్థ విస్తరణ ద్వారా మరో 5 వేల మందికి ఉపాధి ఉంటుందని అన్నారు. 70 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కొనియాడారు. ఇప్పటికే 70 జిసిసిలు రాష్ట్రానికి వచ్చాయని.. సైబర్ సెక్యూరిటీ, క్వాంటమ్ కంప్యూటింగ్ లో ముందుకెళు_న్నామని పేర్కొన్నారు. ఇప్పటికే జినోమ్ వ్యాలీ నాలుగో దశ కూడా పూర్తయిందని, ఐటీ కంటే ఎక్కువగా ఫార్మా ఎగుమతులు జరుగుతున్నాయని అన్నారు. ఏరోస్పేస్, రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు ఎక్కువగా జరుగుతున్నాయని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# హిల్ట్ పాలసీలో లోపాలు సవరించాలి

## పరిశ్రమలను మూసేసేలా ప్రభుత్వ విధానాలు

## బిజెపి శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

హిల్ట్ పాలసీకి సంబంధించి సబ్ కమిటీ నిర్ణయాలను ఎందుకు బయట పెట్టలేదని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. జీవో 27 చాలా వివాదాస్పదంగా ఉందని అన్నారు. హిల్ట్ పాలసీపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. జీవో లీక్ కావడంపై ప్రభుత్వంలో ఆందోళన ఉంది. టౌన్‌షిప్‌లు, అపార్ట్‌మెంట్‌లు ఉండాలని జీవో 27లో ఉంది. అతితక్కువ ధరకు భూములు ఇచ్చారు. 22 పారిశ్రామికవాడలను అన్యాక్రాంతం చేస్తున్నారు. ఫార్మాసిటీకోసం రైతుల నుంచి సేకరించిన భూములను ఫోర్త్ సిటీకి ఉపయోగిస్తున్నారు. ఆ భూములపై హైకోర్టు అఫిడవిట్ అడిగింది. పరిశ్రమలను మూసివేసేలా ప్రస్తుత పాలసీ ఉంది. గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేసే అధికారం ప్రస్తుత ప్రభుత్వానికి ఉంది. గత ప్రభుత్వం ఇచ్చిన జీవోలో తప్పులు ఉంటే వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. అంతేగానీ పరిశ్రమల భూములను రియల్ ఎస్టేట్ భూములుగా మార్చాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. ఇది సరికాదన్నారు. భారత రాష్ట్ర సమితికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 43,342 జీవోలు దాచి పెట్టింది. ప్రస్తుత ప్రభుత్వం 19,064 జీవోలు ఇస్తే.. 3,290 జీవోలు మాత్రమే పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయని ఆరోపించారు.

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యే లక్ష్యం

## రామగిరి మండలంలో విస్తృత పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి జిల్లా, జనవరి 06 అక్షర కలం**

ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు తప్పనిసరిగా అందేలా అధికారులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. మంగళవారం



రామగిరి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్, పలు గ్రామాల్లోని పాఠశాలలు, ఆర్ ఉ ఆర్ కాలనీలు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రామగిరి మండలం చందనపూర్ గ్రామంలోని జడ్పీ హెచ్ఎస్, ఎంపీపీ ఎస్ పాఠశాలను, అలాగే రత్నాపూర్ గ్రామంలోని రాంనగర్, లక్ష్మనగర్ ఆర్ ఉ ఆర్ కాలనీతో పాటు ప్రాథమికోన్నత పాఠశాలలను కలెక్టర్ సందర్శించారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న బోధన, అభ్యాస స్థాయిని పరిశీలించిన కలెక్టర్, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల్లోని మౌలిక వసతులు, విద్యార్థుల హాజరు, విద్యా వివరాలను యూ.ఐ.డి.సి. వ్యవస్థలో ఎప్పటికప్పుడు నవీకరించాలని, అవసరమైన వసతుల కోసం స్పష్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి జిల్లా యంత్రాంగానికి పంపాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యా ప్రమాణాల పెంపే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అనంతరం రత్నాపూర్ ఆర్ ఉ ఆర్ కాలనీని పరిశీలించిన కలెక్టర్, కాలనీలోని మౌలిక సదుపాయాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పునరావాస కాలనీల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఇదే క్రమంలో కమాన్‌పూర్ మండలంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి రెండు నెలలలోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవలు అందించే విధంగా సక్రమంగా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ సుమన్, ఎంపీడీవో శైలజ రాణి, మంథని డీఈపీఆర్ అప్పలనాయుడు, ఏఈలు వరలక్ష్మ, జగదీష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలనాధికారిపై సస్పెన్షన్ వేట

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 06 అక్షర కలం

ప్రభుత్వ విధుల్లో నిర్లక్ష్యం, అధికార ఆదేశాలను పట్టించుకోకపోవడం వంటి ఆరోపణలపై ఓ గ్రామ పాలనాధికారిపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంది. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలానికి చెందిన గ్రామ పాలనాధికారి (జీపీఓ) సాకినారపు మొగిలిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష (ఐఏఎస్) ఉత్తర్వులు జారీ చేశారు.ఓదెల తహసీల్దార్ పంపిన నివేదిక ఆధారంగా ఈ చర్య తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కార్యాలయంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడిన సమయంలో కూడా సదరు అధికారి విధులకు హాజరు కాకపోవడం, అధికారిక ఫోన్ కాల్స్, సందేశాలకు స్పందించకపోవడం ద్వారా తన బాధ్యతలను విస్మరించాడని నివేదికలో పేర్కొన్నారు. దీంతో గ్రామ పాలన, ఫీల్డ్ స్థాయి పనులు తీవ్రంగా ప్రభావితమయ్యాయని జిల్లా అధికారులు గుర్తించారు.ఈ వ్యవహారంపై క్రమశిక్షణ చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించగా, విచారణ పూర్తయ్యే వరకు సాకినారపు మొగిలిని సస్పెన్షన్‌లో ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఏపీ సివిల్ సర్వీసెస్ (సీసీఏ) రూల్స్ఉ1991 (తెలంగాణ అడాప్టేషన్ ఆర్డర్ఉ2016)లోని నిబంధనల ప్రకారం ఈ చర్య తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.సస్పెన్షన్ కాలంలో సంబంధిత అధికారి ప్రధాన కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా విడిచి వెళ్లరాదని ఆదేశించారు. అలాగే సస్పెన్షన్ సమయంలో అర్ధ వేతన సెలవు మేరకు జీవన భృతి (సబ్సిస్టెన్స్ అలవెన్స్)తో పాటు డీఏ, ఇతర భత్యాలు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, నిర్లక్ష్యాన్ని సహించబోమని ఈ చర్య స్పష్టమైన సందేశంగా నిలుస్తోందని జిల్లా వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

# ముసాయిదా ఓటరు జాబితాలో పొరపాట్ల సవరణకు చర్యలు

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 06:**

మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో పొరపాట్ల సవరణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.



మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి మున్సిపల్ కమిషనర్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు, పొరపాట్లు ఉన్నట్లయితే మున్సిపల్ కమిషనర్ కు రాతపూర్వకంగా అందించినట్లయితే సవరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం జిల్లాలోని మున్సిపాలిటీ లు, మున్సిపల్ కార్పొరేషన్ లో మొత్తం 149 వార్డులకు గాను, 2 లక్షల 94 వేల 641 మంది ఓటర్లు ఉన్నారని, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 264, లక్షెట్టిపేట మున్సిపాలిటీలో 30, బెల్లంపల్లి మున్సిపాలిటీలో 68, చెన్నూరు మున్సిపాలిటీలో 36, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 45 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాల విషయంలో అభ్యంతరాలు ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలని తెలిపారు. డి లిమిటేషన్ ప్రక్రియలో నిర్ధారణ చేసిన హద్దుల ప్రకారమే ముసాయిదా ఓటరు జాబితా రూపొందించడం జరిగిందని, మార్పులు ఏమైనా ఉన్నట్లయితే సరి చేయడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాలకు తమ పార్టీల నుండి బూత్ స్థాయి ఏజెంట్లను ఏర్పాటు చేయాలని, తమ పరిధిలో డబల్ ఓట్ల సంబంధిత సమాచారం ఈఆర్ఓ లకి ఇవ్వాలని, డబల్ ఓట్లు ఉన్నట్లయితే ఎడిఎస్ (ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్) జాబితా ద్వారా ద్వారా ఓటు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన ప్రచురించబడిన ఓటరు జాబితా ప్రకారమే ముసాయిదా జాబితా తయారు చేయడం జరిగిందని, ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ముసాయిదా ఓటరు జాబితాపై అందిన దరఖాస్తులను, అభ్యంతరాలను పరిశీలించి జనవరి 10వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని, జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పని చేసి స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ధనూరుమాసం సందర్భంగా మమాడి తోటలో సామూహిక శ్రీదత్తా అనఘా వ్రతం..



**అక్షరకలం నిర్మల్**



నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని కొమురం బీశీ చౌరస్తా మామడి తోటో లో 51 మంది మహిళలు సామూహిక శ్రీదత్తా అనఘా వ్రతం నిర్వహించిన భక్తులు.. సంకటహర చతుర్దశి రోజు అనఘా వ్రతం చేసుకుంటే జరిగిన పాపాలు తొలిగి పుణ్యఫలాలు వస్తుందని అనుకున్న కోరికలు నెరవేరుతాయని మంచి ఫలితాలు వస్తాయని వ్రతం చేసిన ఆర్యవైశ్య భక్తులు..

# ఉద్యోగ భద్రత కల్పించాలి

**అక్షరకలం నిర్మల్**

అసెంబ్లీలో బిజెపి ఫ్లోర్ లీడర్ నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కలవడం జరిగింది ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు ఏజెన్సీ విధానం రద్దుచేసి కార్పొరేషన్ ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని కోరడం జరిగింది ఈ యొక్క విషయాన్ని తప్పకుండా అసెంబ్లీలో చర్చిస్తానని మాట ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల జేఏసీ చైర్మన్ మరియు అధ్యక్షులు పులి లక్ష్మయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్ మమ్మద్, ' గడ్డం జగదీష్ పాల్గొన్నారు.



# మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ధనుర్మాస సంకష్టహర చతుర్థి పూజ వేడుకలు

## ముఖ్య అతిథిగా షాద్నగర్ కాంగ్రెస్ నాయకులు అగ్గనూరు బస్వం జగదేవి దంపతులు

## ఈరోజు అన్నదాత మొగలిగిద్ద రాములు



**షాద్ నగర్: అక్షరకలం**

ధనుర్మాస సంకష్ట హర చతుర్థి పూజలు వినాయక గంజ్ గణపతి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. తదనంతరం శివయ్యకు ప్రత్యేక పూజ అర్చన,అభిషేకం నిర్వహించారు. అనంతరం అగ్గనూరు బస్వం జగదేవి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈరోజు అన్నదానం మొగిలిగిద్ద రాములు. ఈ కార్యక్రమంలో సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మల గారి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ మాధురి నందకిషోర్, వన్నాడ వెంకటేష్ గౌడ్, మాజీ కో ఆప్షన్ నెంబర్ ఒగ్గు కిషోర్ జయలక్ష్మ దంపతులు, బిక్కు మల్ల శ్రీనివాస్, పినమోని గోపాల్, సుదీప్ జాదవ్ దంపతులు, ఆగిర్ కృష్ణయ్య దంపతులు, ఆర్ఐ ఓకేనా వెంకట్ రెడ్డి, గజవాడ నరసింహులు, శ్రీధర్, భరత్, మహావీర్, శేరి శ్రీనివాస్ రెడ్డి, పోకల శ్రీశైలం దంపతులు, విష్ణు సహస్ర పారాయణం భజన మండలి భక్తులు,ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహోటి, కాకునూరి వెంకటేష్ గుప్తా, గోవింద్, ఆలయ పూజారి పండిట్ రాజన్ శాస్త్రి,విష్ణు శాస్త్రి, మహిళలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఆధ్యాత్మిక చింతన వెల్లివిరియాలి

## కాంగ్రెస్ యువనేత కేకే కృష్ణ

## లక్ష్మదేవి పల్లిలో హనుమాన్ దేవాలయ ముఖద్వార నిర్మాణానికి కృషి

## కేకే కృష్ణను అభినందించిన గ్రామస్తులు



**అక్షర కలం షాద్నగర్**

రంగారెడ్డి జిల్లా షాద్నగర్: దాతృత్వం మంచి మనసుతో వ్యవహరించడం వంటి గుణాల కలయిక, ఇది ధర్మంగా, గొప్ప సేవా గుణంగా పరిగణించబడుతుందనీ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక సేవ గుణంతో ముందుకు రావాలని కాంగ్రెస్ యువ నాయకుడు ప్రముఖ సామాజికవేత్త కేకే కృష్ణ పిలుపునిచ్చారు. జిల్లేడు చౌదరి గూడ మండలంలోని లక్ష్మదేవి పల్లి గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా ఆలయం వద్ద ముఖద్వారా నిర్మాణం కోసం కేకే కృష్ణ ముందుకు రావడంతో గ్రామస్తులు పలువురు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ముఖద్వారం నిర్మాణం కోసం ఆయన తనవంతు ఆర్థిక విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేకే కృష్ణ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రామాల్లో ఆధ్యాత్మికత వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక చింతనతోనే గ్రామాల్లో మంచి వాతావరణం ఏర్పడుతుందని మార్పు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఆధ్యాత్మికంగా ఏర్పాటు చేస్తున్నాడు అభినందనీయమని గ్రామస్తులను అభినందించారు. తన వంతు సహకారాన్ని అందించేందుకు తాను ముందుకు వస్తున్నానని అలాగే ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వామ్యం కావాలని ఆయన సూచించారు. గుడి చెర్మెన్ ప్రశాంత్ మాజీ సర్పంచ్ నర్సింలు ఉప సర్పంచ్ రాజేష్ సర్పంచ్ అనూష దామోదర్ బాలరాజ్ పసుపుల నర్సింలు గోపాల్ శ్రీను రాములు నర్సింలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత మీ సేవలు.. మరపురావు.. నీ జ్ఞాపకాలు..



**అక్షర కలం షాద్నగర్**

రంగారెడ్డి జిల్లా షాద్నగర్: మహోన్నతం నీ సేవలు.. మరపురావు నీ జ్ఞాపకాలు.. నేతగా, కార్మిక నాయకుడిగా నిన్ను ఎప్పటికీ గుర్తుంచుకుంటాం.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత, కార్మిక నాయకుడు రామిరెడ్డికి మంగళవారం ఆయన ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ నేతగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. కేవలం నాయకుడిగానే కాకుండా సేవకుడిగా కూడా ఎంతోమందికి అండగా నిలిచారని,ఆదర్శంగా ఉన్నారని అన్నారు. ఆయన లోతు తీర్చలేనిదని, ఆయన మన మధ్య లేకపోయినా మన జ్ఞాపకాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని ప్రశంసించారు. ఆయన కుటుంబానికి ఆ దేవుడు గుండె ధైర్యాన్ని ప్రసాదించాలని, ఆయన ఆత్మ శాంతించాలని కోరుకున్నట్లు వెల్లడించారు.

## నాంపల్లి ఎంఈఓ కు స్వాగతం పలికిన ముష్టిపల్లి హై స్కూల్ విద్యార్థినీల కళాబృందం

**అక్షరకలం నాంపల్లి**

నాంపల్లి ఎంఈఓ మల్లికార్జున రావుకు ముష్టిపల్లి హై స్కూల్ బమ్మెర పోతన కళాబృందం విద్యార్థినీలుcగుజారిcపాట నృత్య రూపంతో స్వాగతం పలికినట్లు పాఠశాల సాంస్కృతిక కళాబృందం కన్వీనర్ మరియు స్కూల్ అసిస్టెంట్ తెలుగు బి దామోదర చారి తెలిపారు. మంగళవారం ఎంఈఓ మల్లికార్జున రావు పాఠశాల సందర్శనకు విచ్చేసినప్పుడు కళాబృందం వారికి స్వాగతం పలికింది. ఈ సందర్భంగా ఎంఈఓ మల్లికార్జున రావు మాట్లాడుతూ విద్యార్థుల



కళారూపం తనకి ఎంతగానో నచ్చిందని అందుకు వారికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం రమాదేవి, సుధాకర్ రెడ్డి, కృపాచారి, , రాజేశ్వరి, బాసాని వీరయ్య, విష్ణు నారాయణ ఉపాధ్యాయులతో పాటు సిఆర్పి ఈదయ, కేశవులు, రికార్డ్ అసిస్టెంట్ నాగేంద్రం, విద్యార్థులు పాల్గొన్నారు

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## బాల్య స్నేహితుల ఔదార్యం



యాభై వేల రూపాయల ఆర్థిక సాయం

యాదాద్రి భువనగిరి అక్షరకలం

భువనగిరి పట్టణానికి చెందిన దండు రాజశేఖర్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. కిడ్నీ పనిచేయకపోవడంతో ఇంటి వద్దనే ఉంటున్నాడు. రాజశేఖర్ బాల్య మిత్రులు 2003 సంవత్సరంలో తనతో పాటు చదువుకున్న పదవతరగతి చదివిన మిత్రులు 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ బాల్య స్నేహితులు వల్దాస్ ధనుంజయ్, బర్రె శ్రీనివాస్, చిల్లా సంతోష్, పసునూరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ దత్తత విద్యార్థి భారత్ చంద్రా చారికి, ఇంటి స్థలం మంజూరు



యాదాద్రి భువనగిరి అక్షరకలం



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం కంకనాల గూడెం కు చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి భరత్ చంద్రా చారి ని జిల్లా కలెక్టర్ హనుమంతు రావు దత్తత తీసుకున్న విషయం తెలిసిందే. మంగళవారం జిల్లా కలెక్టర్ సంస్థాన్ నారాయణపురం లోని కంకనాల గూడెం కు వెళ్ళి భరత్ చంద్రా చారి కుటుంబమునకు నెలవారి సరుకులు అందజేశారు. భరతచంద్ర చారి కుటుంబం నివసించడానికి ఇల్లు సరిగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కలెక్టర్ కి దృష్టికి తేవడంతో కలెక్టర్, స్థానిక తహసీల్దార్ కు చెప్పి వారు ఉండటానికి ప్రభుత్వం తరుపున 200 గజాల స్థలాన్ని మంజూరు చేయించడంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు కూడా మంజూరు చేసి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. త్వరలో భూమి పూజ కూడా చేయడం జరుగుతుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భరత్ చంద్రా చారి కుటుంబం జిల్లా కలెక్టర్ హనుమంతు రావు కు కృతజ్ఞతలు తెలిపారు .

## వాహనదారుల భద్రతే పోలీసుల లక్ష్యం

అవగాహన కల్పిస్తున్న ఎస్సై ఎన్ వెంకన్న



అక్షరకలం చండూరు

రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా, వాహనదారుల ప్రాణ రక్షణ కోసం నో హెల్మెట్ నో పెట్రోల్ (హెల్మెట్ లేకుంటే పెట్రోల్ లేదు) విధానాన్ని కఠినంగా అమలు చేస్తున్నట్లు చండూరు ఎస్సై ఎన్.వెంకన్న తెలిపారు.చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట శివారులో ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంక్‌ను ఎస్సై వెంకన్న మంగళవారం రోజున సందర్శించారు.ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ సిబ్బందికి,వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.?ఎస్సై వెంకన్న మాట్లాడుతూ..ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. చాలా ప్రమాదాల్లో తలకు గాయాలవడం వల్లే ప్రాణనష్టం జరుగుతోందని, ఇంటి వద్ద కుటుంబ సభ్యులు మీ కోసం వేచి చూస్తుంటారని గుర్తుచేశారు.పెట్రోల్ బంక్ యజమానులు,సిబ్బంది కూడా పోలీసులకు సహకరించాలని,హెల్మెట్ లేకుండా వచ్చే వాహనదారులకు పెట్రోల్ పోయవద్దని ఆదేశించారు.నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.?ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంక్ సిబ్బంది, స్థానిక వాహనదారులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

అక్షర కలం : చిట్యాల

నల్గొండ జిల్లా చిట్యాల మండలం చిన్నకాపర్తి పంచాయతీలో ఉన్న మర్సుగూడెం గ్రామంలో బోడిగే చంద్రయ్య అకాల మరణం చెందాడు. ఈ విషయం తెలుసున్న గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ వారి నివాసానికి చేరుకుని, భౌతికకాయంపై పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబానికి అండగా ఉంటామని, ఏ కష్టసమయంలో కుటుంబ సభ్యులకు ఆదుకుంటామని తెలియజేసి , ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ధైర్యం చెప్పారు. ఈ సంతాప కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ?బెల్లంకొండ లావణ్య రఘు , వార్డు మెంబర్లు , వలిగొండ కవిత సత్యనారాయణ , మరియు ఇతర గ్రామ ప్రముఖులు, యువకులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికల పాత్ర కీలకం





## ప్రభుత్వానికి - ప్రజలకు వారధిగా పత్రికలు పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

### అక్షర కలం నూతన సంవత్సరం - 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 06:

ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో పత్రికల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మంగళవారం అక్షర కలం తెలుగు దినపత్రిక నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిపిఆర్ఓ కార్యాలయంలో డిపిఆర్ఓ కృష్ణమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ముందుగా జిల్లాలోని జర్నలిస్టులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో జరుగుతున్న వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రికలు కీలక పాత్ర పోషించాలన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ, వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపే పత్రికలు సమాజానికి దిక్సూచిలా పనిచేయాలని తెలిపారు. వార్తలను ప్రచురించేటప్పుడు కేవలం సంచలనం కోసం కాకుండా, వాస్తవాలను నిర్ధారించుకుని ప్రజలకు అందించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షమ పథకాలు అర్హులైన పేదలకు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని పర్యవేక్షస్తూ, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో పత్రికల పాత్ర చాలా కీలకమని తెలిపారు. డిజిటల్ యుగంలో ఫేక్ న్యూసులతో అవాస్తవ ప్రచారం పెరుగుతున్న తరుణంలో, జర్నలిస్టులు మరింత బాధ్యతగా ఉండి, సమాజాన్ని సరైన మార్గంలో నడిపించాలన్నారు. పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు వారధులుగా పనిచేయాలని, పత్రికలు సమాజానికి మంచి కథనాలను అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అక్షర కలం జిల్లా ప్రతినిధి మహమ్మద్ హుస్సేన్, చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డి ప్రభాకర్, మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ ఎ రవీందర్ లు పాల్గొన్నారు.



# ప్రజా పోరాటాలతోనే పార్టీ బలోపేతం

## ప్రజలకు రాజకీయ చైతన్యం కల్పించాలి

### మున్సిపల్ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి

### సిపిఎం జిల్లా విస్తృత సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

ప్రజా పోరాటాతోనే పార్టీ బలోపేతం అవుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఏం ఎస్ గార్డెన్ లో సిపిఎం పార్టీ జిల్లా విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జాన్ వెస్లీ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని, ముఖ్యంగా ప్రజల్లో రాజకీయ చైతన్యం కల్పించాలని కోరారు. దోపిడికి భూస్వామ్యులకు వ్యతిరేకంగా పోరాటాలు జరుపుతున్న సిపిఎం పార్టీ అని అన్నారు. ఎవరు ఏమనుకున్నా పేద ప్రజల కోసం పనిచేసే పార్టీ ఏకైక పార్టీ ఎర్రజెండా అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజా ఉద్యమాలు నడిపించే నాయకులకు ప్రజలు ఎప్పుడు అండగా ఉంటారని చెప్పారు. గత సర్పంచ్ ఎన్నికల్లో అన్ని పార్టీలు ఏకమై కమ్యూనిస్టు నాయకులను ఓడించాలని చూసిన ప్రజల అండతో అనేకచోట్ల గెలిచారని గుర్తు చేశారు. డబ్బు, మద్యంతో మభ్యపెట్టిన నిజమైన ప్రజా నాయకులకు గెలిపించారని చెప్పారు. పదవులు ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. రాష్ట్రంలో, దేశంలో పేదవారికి అన్యాయం చేసే విధంగా విధానాలు తీసుకొస్తున్నారని వీటిని తిప్పుకొట్టేందుకు ప్రజా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ విధానాలతో దేశాన్ని కొల్లగొడుతున్నారని ఆరోపించారు. ప్రజలకు చెందాల్సిన సంపద బడా బాబులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. వాటిని కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా బలమైన పోరాటాలు చేయాలన్నారు. ఉద్యమాలకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు నిలవాలన్నారు. ప్రపంచంలో కమ్యూనిజన్నీ అంతం చేసేందుకు అమెరికా కుట్రలు పన్నుతున్నదని ఆరోపించారు. ప్రపంచంలో తమ పెత్తనం చెలాయించేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నాడని చెప్పారు. అందులో భాగంగా వెనిజులా అధ్యక్షులు మదురో దంపతులను అమెరికా సామ్రాజ్యవాదం అరెస్ట్ చేసిందని అవేదన వ్యక్తం చేశారు. అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమలను తిప్పికొట్టాలన్నారు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రశీ లో అప్పులు చేసి దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసేందుకు బలమైన ప్రజా పోరాటాలు చేయాలన్నారు. ప్రధాన ప్రతిపక్షమైన బి ఆర్ ఎస్ అధినేత అసెంబ్లీలో ఉండకపోవడం సరినది కాదన్నారు. రాష్టానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు అసెంబ్లీ వేదికను ఉపయోగించాలన్నారు. ప్రభుత్వము ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఉద్యమాలు జరపాల్సిన బాధ్యత ప్రతిక్షలకు ఉందన్నారు. దేశంలో భూతులు తిట్టుకోవడంలో రాష్టం నంబర్ వన్ గా ఉందన్నారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసి బూతులు తిట్టుకుంటూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. కవిత బి ఆర్ ఎస్ ను విడిపోయి గత ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాల పై ఆరోపణలు చేస్తుందని చెప్పారు. ఇలాంటి పార్టీలకు బుద్ధి చెప్పడంతో పాటు సిపిఎం విధానాలు ప్రజల్లోకి తీసుకు ళ్ళేందుకు ప్రజా ఉద్యమాలు చేయాలన్నారు. భవిష్యత్ దేశానికి కమ్యూనిస్టులు అవసరమన్నారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా అభిమానం గెలుచుకోవాలన్నారు.

నల్గొండ జిల్లాలో పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో బలమైన ప్రజా ఉద్యమాలు చేసి జిల్లాను ముందు బాగాన ఉంచుతామని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. నల్గొండ జిల్లాలో సాగు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్ఎల్బీసీకి నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. డిండి ప్రాజెక్టు పూర్తి చేయాలని, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేసినందుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.



రానున్న రాష్ట్ర బడ్జెట్లో జిల్లా అభివృద్ధి సంక్షమం కోసం నిధులు కేటాయించాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సిపిఎం సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులకు శాలువాతో సన్మానించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, పాలడుగు ప్రభావతి, చినపాక లక్ష్మనారాయణ, వీరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్న ప్రజా సమస్యలపై ఉద్యమిద్దాం....



# గిరి మాల్ట్ త్వరలో ప్రారంభం

## ఐ టి డి ఎ, పి ఓ, బి. రాహుల్

**అక్షర కలం/భద్రాచలం**

అత్యాధునిక హంగులతో చూపరులకు ఆకట్టుకునేలా గిరిజనులకు ప్రకృతి పరంగా లభించి ఆరోగ్యాన్ని ఇచ్చే అటవీ వస్తువులతో పాటు అన్ని రకాల వస్తువులు లభించేలా ఐటీడీఏ ద్వారా గిరి మాల్ట్ త్వరలో ప్రారంభించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి





బి.రాహుల్ అన్నారు. మంగళవారం నాడు తన ఛాంబర్ లో డీఆర్డీఏ మరియు ఐటీడీఏ అధికారులు ఐటీసీ అధికారులతో భద్రాచలం పట్టణంలో గిరి మాల్ ఏర్పాటు చేయడానికి ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా ఖమ్మంలో ఎస్ హెచ్ జి మహిళలు ఏర్పాటు చేసిన షాపింగ్ మాల్టు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలో గిరిజనులకు అడవులలో దొరికే అటవీ ఫలాలు కుంకుడుకాయలు, కరక్కాయలు, చింతచిగురు, ఇప్పపువ్వులతో పాటు ప్రజలందరికీ అవసరమయ్యే అన్ని రకాల వస్తువులను సరసమైన ధరలలో విక్రయించడం జరుగుతుందని అన్నారు. చూపరులకు మరియు కొనుగోలుదారులకు ఆకట్టుకునేలా భద్రాచలం పట్టణంలో ఉన్న జిసిసి గిరిజన బజార్ ను సరికొత్తగా డిజైన్ చేసి పనులు ప్రారంభించాలని ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్ కు ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న రైతుల వివరాలు మరియు పండించే పంటల వివరాలు వారు సరఫరా చేసే ప్రొడక్ట్స్ కు సంబంధించిన వివరాలు సేకరించాలని అగ్రికల్చర్ ఆఫీసర్ ఉదయ్ కుమార్ కు ఆదేశించారు. అనంతరం గిరి మాల్ లో ఏ వస్తువులు ఎక్కడ అమర్చాలో వాటికి సంబంధించిన ర్యాకులు ఇతర ఫర్నిచర్ ఏర్పాట్లు అలాగే సామాన్లు భద్రపరిచే స్టోర్ రూమ్ నకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించాలని అన్నారు. మార్చి నెలలో పూర్తిస్థాయిలో పనులు పూర్తి అయిపోయి శ్రీరామనవమి నాటికి గిరి మాల్ట్ ప్రారంభించడానికి అధికారులు వారికి అప్పగించిన పనులను చాలా బాధ్యతగా నిర్వహించాలని అన్నారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు తెల్ల వెంకటరావు మరియు ఇతర శాఖల అధికారులు భద్రాచలం పట్టణంలోని గిరి బజారును సందర్శించి గిరి మాల్ట్ ఏర్పాటుకు రూపొందించవలసిన ప్రణాళికల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డి ఎం జి సి సి సమ్మయ్య, ఐటీసీ డిఎం చంగల్ రావు, డి ఈ హరీష్, టి ఏ శ్రీనివాస్, జేడీఎం హరికృష్ణ, డి ఆర్ డి ఏ సిబ్బంది ఎం ఎస్ ఎం ఈ గ్రూప్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మసీదు రోడ్డు దుస్థితిని కాస్త మార్చండి

## సీసీ రోడ్డు వేశారు సైడ్ మట్టి పోయడం మరిచారు

**అక్షర కలం/బూర్గంపాడు**

మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి మసీదు రోడ్డు గతంలో చినుకు పడితే చిత్తడి చిత్తడిగా అవుతూ బురద మయంతో మారడంతో ఆ రోడ్డు మార్గాన ప్రయాణించే వాహనదారులు, పాదాచార్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అట్టి ఇబ్బందులను గ్రహించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మసీద్ రోడ్డు కి, సీసీ రోడ్డు మంజూరు చేయించి వాహనదారులకు, పాదాచారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేసినందుకు ప్రత్యేక ధన్యవాదము



పదహారుఅడుగులరోడ్డునుపన్నెండు అడుగులు వేయడం వల్ల కొంతమేరకు ప్రయాణికులు ఇంకా ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఈ మార్గాన ప్రతిరోజు స్కూల్ బస్సులు, ఆటోలు, ట్రాక్టర్లు, ఎక్కువగా తిరగడం వల్ల, ఒక వాహనం ముందుకు వెళ్లేటప్పుడు మరొక వాహనం ఎదురుగా వస్తే, సీసీ రోడ్డును తప్పించి( క్రిందకు దిగి) మరొక వాహనం వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల వాహనదారులు అనేక విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదాల బారిన పడుతున్నారు, కావున తక్షణమే నూతనంగా సారపాక గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలుపొందిన గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ , నూతనంగా ఏర్పడిన పాలకవర్గ సభ్యులు... సీసీ రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయించి వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కోరుకుంటున్న సారపాక గ్రామ ప్రజలు.

# హద్దులు దాటి స్కూల్ బస్సులు నడిపితే చర్యలు తప్పవు

**అక్షర కలం/భద్రాచలం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం స్థానిక శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్ నందు రోడ్డు భద్రత మాసోత్సవం రెండు వేల ఇరవై ఆరు సడక్ సురక్ష అభియాన్ లో భాగంగా స్కూల్ బస్సు డ్రైవర్లకు విద్యార్థిని విద్యార్థులకు. పాఠశాల యాజమాన్యానికి రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఏ ఎస్ పి, విక్రాంత్ కుమార్ సింగ్ విచ్చేశారు. భద్రాచలం లోని అన్ని ప్రైవేట్ పాఠశాలల బస్సులను భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య ఆధ్వర్యంలో ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ తనిఖీలు చేపట్టారు. బస్సు యొక్క ఫిట్నెస్. బస్సు యొక్క ధ్రువపత్రాలు తనిఖీ చేశారు. నెంబర్ ప్లేట్లు సరిగా లేని బస్సులకు సరి చేసుకోకపోతే కఠిన చర్యలు తప్పు అని హెచ్చరించారు. పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో బస్సులు ఎటువంటి నియమ నిబంధనలు లేకుండా బయట తిరిగిన. సరి అయిన ధ్రువపత్రాలు లేకపోయినా. బస్సు డ్రైవర్లు అజాగ్రత్తగా బస్సులు నడిపిన కఠిన చర్యలు తప్పనిసరి తీసుకుంటామని డ్రైవర్లను స్కూల్ యాజమాన్యాన్ని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం. వెంకట పుల్లయ్య, సూచించారు. స్కూల్ బస్సులో ప్రయాణించే విద్యార్థిని విద్యార్థులకు పలు జాగ్రత్తలు. సూచనలు. నియమనిబంధనలు. హెచ్చరికలను ఏ ఎస్ పి, విక్రమ్ కుమార్ సింగ్, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం రవాణా శాఖ యూనిట్ . పట్టణ ఎస్ఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.



# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

## 36 గ్రాముల డ్రై గంజాయి స్వాధీనం



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 06:**

గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టడంలో భాగంగా జిల్లాలోని బెల్లంపల్లి 2 టౌన్ పోలీసులు మంగళవారం చేపట్టిన ప్రత్యేక నిఘాలో వ్యక్తి నీ అరెస్టు చేసి, అతని వద్ద నుంచి 36 గ్రాముల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ సిహెచ్ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సర్కిల్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, బెల్లంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించగా, అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా, అతను బెల్లంపల్లి మండలం మాల గురుజాల కు చెందిన కొనూరి రామకృష్ణ (23) తెలుపగా, రామకృష్ణ వద్ద నుంచి 36 గ్రాముల డ్రై గంజాయి ప్యాకెట్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అనంతరం జరిపిన విచారణలో, రామకృష్ణ మహారాష్ట్రలోని బల్లార్షా రైల్వే స్టేషన్ వద్ద గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఇక్కడ విక్రయిస్తున్నట్లు నేరం అంగీకరించాడని తెలిపారు. నిందితుని వద్ద నుంచి గంజాయితో పాటు, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, డ్రగ్స్ విక్రయాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని స్పష్టం చేశారు. ఎవరైనా గంజాయి కొనుగోలు చేసినా, విక్రయించినా చట్టపరమైన తీవ్ర చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గంజాయి ఇతర మాదక ద్రవ్యాల కొనుగోలు, అమ్మకాలు, రవాణాకు సంబంధించిన సమాచారం ఏమైనా తెలిస్తే, వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బహుజన సమాజ్ పార్టీ నస్పూర్ ఏరియా ఎన్నికల ఇన్చార్జి గా వేముల కిరణ్

**మంచిర్యాల, జనవరి 06 (అక్షర కలం)**



: రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎలక్షన్స్ ప్రకటించే అవకాశం వున్నందున నాస్పూర్ లో మంగళవారం నిర్వచించిన కార్యక్రమంలో భాగంగా జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల నస్పూర్ ఏరియా ఎన్నికల ఇన్చార్జిగా నస్పూర్ పట్టణానికి చెందిన వేముల కిరణ్ ను ఏరియా ఎన్నికల ఇన్చార్జిగా నియమిస్తు బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జగిత్యాల జోన్ ఇంచార్జ్ కాదశి రవీందర్,మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకు అక్షరమాల ద్వారా వయోజన విద్యాభివృద్ధి

## డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 06:**





ప్రభుత్వం చేపట్టిన అమ్మకు అక్షరమాల కార్యక్రమం ద్వారా వయోజన విద్య అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ తెలిపారు. జిల్లాలోని దండేపల్లి మండలం గుడిరేవు గ్రామంలో గల ఉల్లాస్ అక్షరాస్యత కేంద్రాలను జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, మండల ప్రత్యేక అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా సంక్షమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ, అక్షరాలు దిద్ది చదువు నేర్చుకోవడానికి వయసుతో సంబంధం లేదని, 15 నుండి 60 సంవత్సరాల లోపు వారందరూ చదువుకోవాలని, అప్పుడే సమాజంలో గౌరవ స్థానం లభిస్తుందని అన్నారు. జిల్లా వయోజన విద్యాధికారి మాట్లాడుతూ, ఉల్లాస్ అక్షరాస్యత కేంద్రాలకు నిరక్షరాస్యులు ప్రతి ఒక్కరు రావడమే కాకుండా చదువు నేర్చుకుని 100 రోజుల్లో అక్షరాస్యులుగా తయారు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం ఉల్లాస్ అక్షరాస్యత కేంద్రంలో చదువు నేర్చుకుంటున్న మహిళలు తమ అభిప్రాయాలను అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త, ప్రధానోపాధ్యాయుడు బుచ్చన్న, జిల్లా విద్య క్వాలిటీ ఎడ్యుకేషన్ అధికారి సత్యనారాయణమూర్తి, ఎం ఆర్ పి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లాలలో ఆశ డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తనిఖీ

**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జనవరి 6:**

జనవరి 6 న జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డాక్టర్ తుకారామ్ రాథోడ్ రోజు ఆశ డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పెనగడప, చంద్రుగొండ మరియు జూలూరుపాడు లను సందర్శించి ఆశలకు మరియు ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతూ.... అన్ని ఆరోగ్య కార్యక్రమం నందు నిర్దేశించిన టార్గెట్స్ ను అందుకోవడానికి కృషి చెయ్యాలి, అన్ని ఉప ఆరోగ్య కేంద్రాలను ప్రతి 2వ గురువారం పరిసరాలను పరిశుభ్రం చెయ్యాలి, మరియు అన్ని రికార్డులు అప్డేట్ చేసుకోవాలని, సమతుల్య ఆహారం మరియు ఆరోగ్య సూచనలు గురించి స్కూల్స్ మరియు కళాశాలలందు అవగాహన సదస్సులు నిర్వహించాలని ,అలాగే ఆరోగ్య కేంద్రాలందు అవగాహనా కార్నర్ ఏర్పాటు చెయ్యాలి,వైద్యాధికారులు అందరు తమ సిబ్బందికి ఇచ్చిన సర్కులర్ పైన అవగాహన కల్పించాలని ఆదేశాలు ఇచ్చారు. జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఐరన్ సూకరోజ్ గర్భిణీ స్త్రీలకు అందించే విధనాన్ని పరిశీలించినారు. ఈ కార్యక్రమం నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ , డాక్టర్ నేహా ఆమరిన్, డాక్టర్ వెంకటప్రకాష్, డాక్టర్ తనూజా, డాక్టర్ వెంకటేశ్వర్లు, మెహన్ డి పి ఎం ఓ మరియు వైద్య సిబ్బంది ఆశలు పాల్గొన్నారు.



# రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలి

## ..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 06:**

రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలంలో గల టోల్ ప్లాజా వద్ద 37వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు – 2026 పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, జాతీయ రహదారుల సంస్థ జిఎం(టి) అండ్ పిడి_ఎన్ అజయ్ మణికుమార్ లతో కలిసి వాహనదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా






కలెక్టర్ మాట్లాడుతూ, రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని, సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువత మరణానికి గురవుతున్నారని, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణంగా తెలుస్తుందని తెలిపారు. వాహనాన్ని వేగంగా నడపడం, పరిమితికి మించి లోడ్ తో ప్రయాణించడం కారణంగా వాహనాలు అదుపు తప్పుతాయని, అందువలన ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించడం, జాతీయ రహదారిపై వాహనాలను నిలుపుదల చేయడం, పశువులను రహదారిపైకి వదలడం చేయవద్దని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, తద్వారా ప్రమాదాలను నియంత్రించవచ్చని తెలిపారు. జాతీయ రహదారుల సిబ్బంది రహదారి నియమ, నిబంధనలను పాటించేలా వాహనదారులకు అవగాహన కల్పించాలని, రహదారులపై పని చేసే సిబ్బంది సైతం పని చేసే సమయంలో సేఫ్టీ కిట్స్ ధరించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సరైన కండిషన్ లో ఉన్న వాహనాన్ని మాత్రమే ఉపయోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ లో మాట్లాడవద్దని, ట్రాఫిక్ భద్రత నియమాలను పాటించాలని తెలిపారు. జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో తనిఖీలు చేపడుతున్నామని, రహదారులపై వేగ నియంత్రణ కొరకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచికలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేగం వినాశనం, జాగ్రత్త విజయం. ఆర్ టి ఓ భద్రాద్రి కొత్తగూడెం

**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 6**

రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా స్థానిక రాంనగర్ లోని ఎస్ఆర్ డిజి పాఠశాల లో ఏర్పాటుచేసిన సడక్ సంరక్షణ అభియాన్ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్ టి ఓ భూషిత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు రోడ్డు భద్రత విద్య గురించి రోడ్డు భద్రతలో ప్రతి ఒక్కరూ భాగం కావాలని, మనం చేసే చిన్న తప్పు మనతోపాటుగా మన ఎదురుగా వస్తున్న వారి ప్రాణాలకు కూడా ముప్పు అని, ట్రాఫిక్ నియమాలను పాటించడం మనందరి బాధ్యత అని తెలియజేశారు. అతివేగం, మద్యం తాగి వాహనాలు నడపడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, హెల్మెట్ ను వాడకపోవడం, అనేవి ప్రమాదాలకు కారణం అవుతాయని తెలియజేశారు. దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జనవరి మాసంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించడం ద్వారా విద్యార్థి దశ నుండే రోడ్డు భద్రతపై, ట్రాఫిక్ నియమాలపై అనేక విషయాలు విద్యార్థులకు అవగాహతమవుతుందని ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం ఒక మంచి పరిణామమని కొనియాడారు.ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల వల్ల 1.75 లక్షల మరణాలు సంభవిస్తున్నాయని ఇటువంటి వాటి వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తున్నాయని వీటి నివారణకు మనందరం ట్రాఫిక్ నియమాలను పాటించాలని విద్యార్థులను వారి తల్లిదండ్రులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు తమ ఏదో ఒక సంతోషకర సందర్భాన్ని పురస్కరించుకొని తమ తల్లిదండ్రులకు ఒక హెల్మెట్ ను బహుమానంగా అందిస్తే అది కుటుంబానికి భద్రతగా నిలుస్తుందని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కొత్తగూడెం జోనల్ ఇంచార్జ్ సతీష్ మాట్లాడుతూ ఎస్ ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ సమాజానికి అవసరమయ్యే ఇటువంటి మంచి కార్యక్రమాల్లో



ముందు నిలబడి భావితరాలకు ఒక గొప్ప సందేశాన్ని తోడ్పాటును అందిస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంవిఐ లు వెంకటరమణ, మనోహర్, ఎఎంవిఐ లు ప్రకాష్,అశోక్, శ్వేత, మానస, ఎస్ ఆర్ డిజి పాఠశాల ప్రిన్సిపల్ తిరుమల్ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాఠశాల డ్రైవర్లు,హెల్పర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను కలసిన డీఈ



సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

నూతనంగా విధుల్లో చేరిన డీఈ నెహ్రూ నాయక్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుష్ప గుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యుత్ సరఫరా పరిస్థితి, కొనసాగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్ ప్రణాళికలపై చర్చించారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యుత్ శాఖ పనుల్లో జాప్యం లేకుండా పూర్తిచేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా అందేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

# నోడల్ అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి ......

## జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య



సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

రానున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి బాధ్యతతో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య సూచించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నియమించబడిన నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణ సిద్ధతపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,సంబంధిత నోడల్ అధికారులు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లతో ముందుగానే సిద్ధంగా ఉండాలని, తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా అలసత్వానికి తావివ్వకూడదని హెచ్చరించారు.నోడల్ అధికారులు మరోసారి తమకు కేటాయించిన బాధ్యతలను పునఃసమీక్షించుకుని, ఎన్నికల నియమ నిబంధనలను క్షుణ్ణంగా చదివి అవగాహన పెంచుకోవాలని, చిన్న తప్పిదం కూడా జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని, శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత తహసిల్దార్లు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ వేదికగా సేవా సంకల్పం

## -టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తికి సత్కారం

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం గుట్టల బజార్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయం ప్రాంగణంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశం, అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి ఆర్యవైశ్య సమాజానికి చెందిన నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి రావడంతో సభకు విశేష ప్రాధాన్యత లభించింది. ఐక్యతే బలమనే భావన సమావేశమంతా ప్రతిధ్వనించింది.సమావేశంలో ఇటీవల ఎన్నికైన గ్రామపంచాయతీ ఆర్యవైశ్య చైర్మన్లు, వార్డు సభ్యులు, చాంబర్ ఆఫ్ కామర్స్, జూబ్లీ క్లబ్, వివిధ దేవాలయాల పాలకవర్గాలకు ఎన్నికైన ఆర్యవైశ్య ప్రతినిధులను వేదికపై ఘనంగా సత్కరించారు. బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ప్రయోజనాలకంటే సమాజ హితానికే ప్రాధాన్యం ఇవ్వాలని, సమిష్టి కృషితోనే ఆర్యవైశ్య సమాజానికి గౌరవం పెరుగుతుందని వక్తలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్ ఎ హెచ్-2843) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తిను ఆహ్వానించి, ఃఅందరి వాడుః గా గుర్తింపు పొందిన ఆయనను సభ వేదికపై ఆత్మీయంగా ఘన సన్మానం చేశారు. నిష్పక్షపాత జర్నలిజంతో ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి స్వరంగా నిలుస్తున్న ఆయన సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. బాధ్యతాయుతమైన మీడియా ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ భవిష్యత్ కార్యాచరణపై కీలక చర్చలు జరిపారు. సేవా కార్యక్రమాల విస్తరణ,



యువతను సంఘ కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయడం, సాంస్కృతిక విలువల పరిరక్షణ, దేవాలయాల అభివృద్ధి వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటూ సమాజ శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు సాగాలని తీర్మానించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవు

## అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి...తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..



ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులు, పోలీస్ మరియు రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలను సత్వరంగాపరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య అధికారులను ఆదేశించారు.



జాప్యం చేసినట్లు దృష్టికి వస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద వివిధ శాఖల ద్వారా వెచ్చిస్తున్న నిధులు, తదితర అంశాలపై జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేదలకు సేవ చేయాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని, ఎస్సీ, ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతో పనిచేయాలనిసూచించారు.పదోన్నతుల్లో, రోస్టర్ అమలులో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగితే సహించబోమని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్పొరేషన్ల ద్వారా అమలవుతున్న పథకాలు అర్హులైన పేదలకు చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.అట్రాసిటీ కేసులలో బాధితులకు చెల్లించాల్సిన పెండింగ్ నిధుల కోసం వెంటనే ప్రతిపాదనలు పంపాలని, అలాగే కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహకం, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద కావలసిన నిధులకు ప్రతిపాదనలు పంపితే వాటిని మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎన్ఆర్ఈజీఎస్ కింద ప్రతి గ్రామంలో అంగన్వాడీ , గ్రామ పంచాయితీ భవనాలు, గోదాము, మహిళా భవనము, పాఠశాల కాంపౌండ్ నిర్మాణాలకు తక్షణమే మంజూరులు పొందాలని సూచించారు. జిల్లాలో నిధులు అందుబాటులో ఉన్నందున మంజూరులు తీసుకో వలసిన బాధ్యత ఎంపీడీవోలదని పేర్కొన్నారు.అనంతరం పటాన్చెరు మండలం ఇంద్రేశం గ్రామానికి చెందిన పది మంది ఎస్సీ రైతులకు డ్రాఫ్ట్ పాస్‌బుక్‌లను అందజేశారు. పలువురు ఎస్సీ, ఎస్టీలు తమ సమస్యలపై అందజేసిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, అదనపు ఎస్పీ రఘునందన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, డీఎస్పీలు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 23,24,25 తేదీల్లో ఖమ్మంలో జరిగే పిడిఎస్ యూ 23వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

వెనిజులా దేశంపై అమెరికా దురాక్రమణ చర్యను నిరసిస్తూ నిరసన.

కాంపాటి పృథ్వీ, పిడిఎస్ యూఅబశ్రీశ్రీ రాష్ట్ర అధ్యక్షుడు.

అక్షర కలం / ఇల్లందు.

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్ యూ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశం ఇల్లందు పట్టణ కేంద్రంలోని చంద్ర కృష్ణమూర్తి భవన్ లో మంగళవారం జిల్లా అధ్యక్షులు బుర్ర వీరభద్రం అధ్యక్షతన జరిగింది. అనంతరం జిల్లా కార్యదర్శి మునిగెల శివ ప్రశాంత్ విద్యార్థి అమరులకు సంతాపం తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ హాజరై మాట్లాడుతూ 1972లో ఉస్మానియా యూనివర్సిటీ లో జార్జిరెడ్డి నాయకత్వంలో పిడిఎస్ యూ ఆవిర్భావం జరిగిందనీ, నాటి నుండి నేటి వరకు దేశంలోని విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రగతిశీల పోరాటాలు చేస్తుందనీ, విద్యార్థి హక్కుల పరిరక్షణకూ, దేశంలో సామజిక,రాజకీయ పరిణామాల పై అలుపెరుగని పోరాటాలు చేస్తుందనీ, అనేక నిర్బంధాలు, అరెస్టులు,చిత్రహింసలను ఎదుర్కొని మొక్కవోని ధైర్యంతో బలమైన సంఘంగా దేశవ్యాప్తంగా నిర్మాణం చెందిందని అన్నారు. ఈ నిర్మాణంలో జెసిఎస్ ప్రసాద్ శ్రీపాద శ్రీహరి లాంటి ఎందరో విద్యార్థి సంఘ నాయకులు అమరులైనారని తెలిపారు.ఎన్ని అవరోధాలెదురైనా పిడిఎస్ యూ నిర్మాణం ఆగలేదన్నారు. 53 ఏండ్ల పిడిఎస్ యూ ఉద్యమ ప్రస్థానంలో అనేక విజయాలను సాధించిందనీ, స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ కోసం, సంక్షేమ వసతి గృహాల్లో మెస్ కాస్మోటిక్ చార్జీల పెంపు కోసం, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో, ప్రభుత్వ యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం, విద్యారంగంలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని అనేక సమరశీల పోరాటాలు చేసిందన్నారు. ఈనెల 23,24, 25 తేదీల్లో ఖమ్మంలో జరగనున్న పిడిస్ యు మహాసభలలో మొదటి రోజున వేలాది మందితో ప్రదర్శన బహిరంగ సభ జరగనుందనీ, ఈ మహాసభలో గత ఉద్యమాలను సమీక్షించుకోని భవిష్యత్ కర్తవ్యాలు రూపొందించనున్నారనీ, పలు అంశాలపై చర్చలు, తీర్మానాలు చేయనున్నారనీ పేర్కొన్నారు. ఈ మహాసభల జయప్రదానికై విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.. చమురు నిక్షపాల దోపిడీకే అమెరికా వెనిజులా అధ్యక్షడిని నిర్బంధించిందని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వెనిజులా అధ్యక్షుడు మదురో దుపతులు నిర్భందించడాన్ని నిరసిస్తూ కొత్త బస్టాండ్ అంబేద్కర్ సెంటర్ వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. దక్షణ అమెరికాలో సుసంపన్న దేశంగా వెలుగొందిన వెనిజులాలోని చమురు నిక్షపాలు దోపిడీ చేసేందుకే ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మధురో ను నిర్బంధించారనీ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఈ చర్యను ఖండిస్తుందన్నారు.



ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘించి అర్ధరాత్రి వెనుజులా దేశపు రేడార్ వ్యవస్థను ధ్వంసం చేసి, నైట్ విజన్ మేరాలు, సప్రెస్డ్ గన్స్ తో దేశం నిద్రిస్తున్న వేళ తన ఇంటిని చుట్టుముట్టారనీ, వెనిజులా సైనిక స్థావరాలు నిర్వీర్యం చేసారనీ, రాజధాని నగరం కారాకాస్ లో మధురో, అతని భార్య సిలియా ఫ్లోర్స్ ను బంధించి తీసుకువెళ్ళారన్నారు. అమెరికా దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మతిస్థిమితం లేకుండా మధురో తమ దేశానికి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. వెనిజులా దేశంలోని చమురు నిల్వల కోసం, అక్కడ ఆయిల్ కంపెనీలపై నియంత్రణ కోసం వెనిజులా అధ్యక్షుడిని బందించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సాయి, పార్థు, కోశాధికారి సిహెచ్ స్పందన, జిల్లా కమిటీ సభ్యులు శ్రావణి, శ్రావణ్, తరుణ్, వాసు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు రహదారి భద్రతా నియమాలు, నిబంధనలు పాటించాలి

## ఎంవిఐ జె ఎన్ శ్రీనివాసరావు.

సడక్ సురక్ష అభియాన్ - జాగ్రత్త.

రహదారి భద్రతా మాసోత్స వాల్లో భాగంగా ప్రయివేట్ విద్యా సంస్థల యాజమాన్యాలతో, డ్రైవర్లతో సధస్సు నిర్వహించిన సత్తుపల్లి ఎంవిఐ.





అక్షర కలం/ సత్తుపల్లి

ఈనెల 1 నుండి 31 వరకు జరుగనున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సత్తుపల్లి నియోజక వర్గంలోని ప్రయివేట్ పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలకు మరియు బస్సు డ్రైవర్లకు అవగాహనా సదస్సు నిర్వహించారు. సత్తుపల్లి ఆర్టీఏ కార్యాలయంలో జరిగిన ఈ అవగాహన సధస్సులో ఎంవిఐ జె ఎన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు తప్పనిసరిగా వారి బస్సుల డ్రైవర్లకు హెల్త్ చెకప్ లు చేయించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించి డ్రైవర్లకు అవగాహన కల్పించాలని, డ్రైవింగులో అనుభవం ఉన్న వారినే బస్సు డ్రైవర్లుగా నియమించుకోవాలని ఎంవిఐ సూచించారు. బస్సు డ్రైవర్లు కూడా రోడ్డు భద్రతా నియమాలు నిభందనలు పాటించాలని ఈ సందర్భంగా సూచించారు.

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హెల్త్ చెకప్.

సత్తుపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఆర్టీఏ కార్యాలయంలో ఎంవిఐ జె ఎన్ శ్రీనివాసరావు ప్రయివేట్ స్కూల్ బస్సుల డ్రైవర్లందరికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

# టీజీపీఏ మంచిర్యాల జిల్లా నూతన కమిటీ ఎన్నిక

మందమర్రి/ చెన్నూరు జనవరి 06 అక్షర కలం ప్రతినిధి:-

తెలంగాణ గురుకులాల పేరెంట్స్ (టీజీపీఏ)మంచిర్యాల జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మంగళవారం మందమర్రి పట్టణ కేంద్రంలోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంచిర్యాల జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలంగాణ గురుకులాల



పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పులేటి నరేష్ తెలిపారు. జిల్లా కమిటీ అధ్యక్షులు మంతెన సదానందం, ఉపాధ్యక్షులుగా పులిపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల చిరంజీవి, సహాయ కార్యదర్శిగా గడ్డం మహేష్, కోశాధికారిగా వేల్పుల చిన్న చిరంజీవి లకు నియామక పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంచిర్యాల జిల్లాలో గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలలో చదివే విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్య, సౌకర్యాల కల్పన కోసం వీరు కృషి చేస్తారని ఆయన పేర్కొన్నారు

# కన్నపేగు ను గుళ్ళో వదిలించుకున్న కర్కశ కన్నతల్లి

## శిశువును అక్కున చేర్చుకుని, పెంచుకుంటా అంటూ మరో తల్లి ఆక్రందన

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

తొమ్మిది మాసాలు మోసి కన్న శిశువును పుట్టిన కొన్ని గంటల్లోనే గుళ్ళో వదిలేసి పేగు బంధాన్ని వదిలించుకున్న ఓ కసాయి కన్నతల్లి ... ఒకవైపు , నవజాత శిశువును అక్కున చేర్చుకుని ఆసుపత్రి కి తీసుకెళ్ళి వైద్య చికిత్స చేయించి బిడ్డను నాకు ఇవ్వండి పెంచుకుంటా అంటూ ఓ తల్లి పడ్డ ఆక్రందన.. మరొకవైపు చూపరులను ఆలోచింపజేసి, కంట తడి పెట్టించిన సంఘటన







మంగళవారం భువనగిరి లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగ భశ్వేశ్వర ఆలయం లో మంగళవారం ఉదయం ఆరు గంటల సమయంలో అప్పుడే పుట్టి అమ్మ ఆదరణకు నోచుకోని ఓ పసిపాపను ఆలయ పూజారి ఆలయ ప్రాంగణంలో కనుగొని, గ్రామ సర్పంచ్ కు సమాచారం అందించారు. గ్రామస్తులతో పాటు సంఘటన స్థలానికి చేరుకున్న గ్రామానికి చెందిన యాకరి సంగీత, పసికూన ను అక్కున చేర్చుకుని అమ్మ లేని లోటును తీర్చింది. పాప పరిస్థితి బాగా లేకపోవడంతో, చలితో కుంచించుకు పోవడంతో తన భర్త పరమేష్, ఆశావర్కర్ బాలమణి సాయంతో పాపను బీబీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్ళింది. ఆసుపత్రి సిబ్బంది పాప బొడ్డు పేగు, మాయను తొలగించి ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం భువనగిరి జిల్లా ఆసుపత్రి కి పంపించారు. జిల్లా ఆసుపత్రి లో డాక్టర్లు పాపకు చికిత్స చేసారు. జిల్లా స్త్రీ శిశు సంక్షమ శాఖ అధికారి, బాలల సంరక్షణ కమిటీల ఆదేశానుసారం పసి పాపకు మెరుగైన వైద్యం అందించడానికి హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రి కి పంపించారు. పిల్లలు లేని తనకు దేవుని గుళ్ళో పసి పాప దొరికిందని, ఆ పాపను పెంచుకుంటా, ఇప్పించండి అంటూ యాకరి సంగీత అధికారులను, డాక్టర్ల ను ప్రాధేయపడింది. చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలని, తమ వంతు సాయం అందిస్తామని అధికారులు సంగీతకు నచ్చజెప్పారు.

**పసి పిల్లలపై పైశాచికత్వానికి పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలి.....**

**కొడారి వెంకటేష్ (బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్)**

నవజాత శిశువులను వదిలి వేయడం, చనిపోయిన శిశువులను దహణం చేయకుండా పారేయడం లాంటి పైశాచిక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం భువనగిరి జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పసి పాపను, ప్రాణాలు కాపాడిన పడమటి సోమారం గ్రామానికి చెందిన యాకరి సంగీత పరమేష్ దంపతులను, ఆశావర్కర్ బాలమణి లను ఆయన అభినందించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భువనగిరి జిల్లా కేంద్రంలో ఆస్పత్రిలో ‹సర్కారు ఊయల› ను, అలాగే జిల్లా లోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ‹సర్కారు ఊయల› ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కోట్ల విలువైన భూమిని కొల్లగొట్టిన మాజీ సర్పంచ్

## న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు

**, జనవరి 06 అక్షర కలం**

తన మానసిక స్థితిని ఆసరాగా చేసుకుని రూ.కోట్ల విలువైన వ్యవసాయ భూమిని డబ్బులు చెల్లించకుండా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాధితులు అధికారులను కోరారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి చెందిన రాజు శంకరయ్య, అతని కుమారుడు సతీష్ ఈ మేరకు ఆరోపణలు చేశారు.వారి కథనం ప్రకారరౌ కామన్‌పూర్ మండలం పేరపల్లి శివారులో తమకు చెందిన 4 ఎకరాలు 28 గుంటల వ్యవసాయ భూమి ఉందని తెలిపారు. 2023లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తాను మతిస్థిమితం కోల్పోయిన పరిస్థితిని అవకాశంగా మలచుకొని, మభ్యపెట్టి, మద్యానికి బానిసను చేసి, బెదిరింపులు, భౌతిక దాడులు చేస్తూ ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, రాఘవాపూర్ మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేషం తన పేరున భూమి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ఆరోపించారు.రూ.2 కోట్లకు పైగా విలువ చేసే భూమిని అధికారులతో కుమ్మక్కై బ్లాక్‌లిస్ట్ నుంచి తొలగించి మరీ ఆక్రమించుకున్నారని




వాపోయారు. ఈ వ్యవహారంలో చుంచు సదయ్య అనే వ్యక్తి మధ్యవర్తిత్వం చేశాడని తెలిపారు. తనను మూడు నెలల పాటు వెంకటేశం ఇంట్లోనే నిర్భందించి, మానసిక ఆసుపత్రిలో చికిత్స చేయిస్తూ మంచివాడిలా నటించి సంతకాలు చేయించుకున్నారని కన్నీటి పర్యంతమయ్యారు.ప్రస్తుతం తమ కుటుంబం రోడ్డున పడిందని, రాజకీయ పలుకుబడితో తమను బెదిరింపులకు గురిచేస్తున్నారని భయాందోళన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి తమ భూమిని తమకు తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు.

# లక్ష్మ నగర్ ఆర్‌అండ్‌ఆర్ సైట్‌లో మౌలిక వసతుల కొరతపై కలెక్టర్ సీరియస్

## - ప్రత్యక్షంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి జిల్లా, జనవరి 06 అక్షర కలం**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మ నగర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల కొరతపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులపై సీరియస్ అయ్యారు. రామగుండం కోల్ మైన్ విస్తరణకు సంబంధించి ఇటీవల నిర్వహించిన మెగా పబ్లిక్ హియరింగ్‌లో లక్ష్మ నగర్ అభివృద్ధిపై తీవ్ర స్థాయిలో వచ్చిన అభ్యంతరాల నేపథ్యంలో, మంగళవారం జిల్లా కలెక్టర్ స్వయంగా కాలనీని సందర్శించి సమస్యలను క్షత్రస్థాయిలో పరిశీలించారు. డిసెంబర్ 19న నిర్వహించిన మెగా కోల్ మైన్ ప్రజాభిప్రాయ సేకరణలో రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు లక్ష్మ నగర్ ఆర్‌అండ్‌ఆర్ ప్లాట్లలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఓసిపి టు విస్తరణ కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులకు కేటాయించిన లక్ష్మ నగర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం సంబంధిత అధికారులతో కలిసి కాలనీని పరిశీలించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా లక్ష్మ నగర్ కాలనీవాసులు తమ గోడును వెల్లబోసుకున్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా లేనందున మురుగు నీరు ఎక్కడికక్కడ మురికి కుంటలుగా ఏర్పడడంతో ఆరోగ్య సమస్యలకు దారి తీస్తోందని తెలిపారు. కాలనీలో అంతర్గత రోడ్లు నిర్మించకపోవడంతో వర్షాకాలంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని, తాగునీటి పైప్లైన్ వ్యవస్థ లేక రోజువారీ అవసరాలకు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోయారు. లక్ష్మ నగర్ అభివృద్ధి కోసం ఇటు ప్రభుత్వానికి, అటు సింగరేణి యాజమాన్యానికి పలుమార్లు వినతిపత్రాలు, విజ్ఞప్తులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పనులు చేయకపోవడం తమను తీవ్ర నిరాశకు గురి చేసిందని కాలనీవాసులు పేర్కొన్నారు. నిర్వాసితుల పునరావాసం అనేది కేవలం ప్లాట్లు కేటాయించడమే కాకుండా, సంపూర్ణ మౌలిక వసతులు కల్పించి గౌరవప్రదమైన జీవనానికి మార్గం సుగమం చేయాలని వారు స్పష్టం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణలో లేవనెత్తిన అంశాలపై సుదీర్ఘంగా విచారణ చేపట్టి, లక్ష్మ నగర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీ అభివృద్ధిలో ప్రభుత్వ శాఖలు, సింగరేణి సంస్థ సంపూర్ణ బాధ్యతతో వ్యవహరించాలని కాలనీవాసులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను వేడుకున్నారు. సమస్యలు పరిష్కరించకుండా మైనింగ్ విస్తరణకు అనుమతులు ఇవ్వడం అన్యాయమని, ముందుగా ఆర్‌అండ్‌ఆర్ కాలనీల అభివృద్ధి పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రామగిరి తహసీల్దార్ పర్ణంది సుమన్, సింగరేణి ఎస్టేట్ మేనేజర్ కలవేన ఐలయ్య, ఎన్విరాన్‌మెంట్ ఏజీఎం పార్థిరెడ్డి రాజిరెడ్డి, సివిల్ డీజీఎం బి. రాజేంద్ర కుమార్ లతో పాటు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు బత్తిని ప్రశాంత్, మనీ నాయకులు సూత్రం శ్రీధర్, అల్వాల రాజయ్య, గుగ్గిళ్ళ సోమయ్య, బొజ్జపల్లి శ్రీ సాయి, బైరంగుల యాదగిరి, ఏత్తడి నరసయ్య, ఏకు రవీందర్, బండారి మల్లేష్, మొగిలి, లక్ష్మరెడ్డి, రామిల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా బాట కార్యక్రమంలో పాల్గొన్న ఇందిరానగర్ సర్పంచ్ పాయం లలిత.






**అక్షరకలం / ఇల్లందు.**

ఇల్లందు మండలం ఇందిరానగర్ గ్రామపంచాయతీ లో క్షత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు మంగళవారం జరిగిన ప్రజా బాట కార్యక్రమంలో సర్పంచ్ పాయం లలిత పాల్గొని ఇందిరానగర్ గ్రామంలో విద్యుత్ సమస్యలపై అధికారులకు తెలియచేశారు. డ్యామేజ్ అయిన వీధి స్తంభాలను తీసేసి కొత్త స్తంభాలు మార్చవలసిందిగా ఆమె అధికారులను కోరారు. ఇందిరానగర్లో కొత్త ట్రాన్స్ఫర్లను శాంక్షన్ అయినందున వాటిని అమర్చడం కొరకు విద్యుత్ అధికారులతో కలిసి స్థలం పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు ఏ ఈ, డిఈ, టెక్నీషియన్ లైన్ మెయిన్ తో పాటు ఉప సర్పంచ్ బి. ఆదిత్య, సెక్రటరీ వాస్ కుమార్, వార్డు సభ్యులు బి. సుదర్శన్,శ్రీకాంత్ పాసి, రమాదేవి, చుక్కమ్మ,బి.రాకేష్, సుజాత, బస్తీ పెద్దలు ప్రజలు వంగపండ్ల నాగరాజు, భార్గవ్, రాజేశ్వరరావు, అశోక్, రాంబాబు, సంకు, సాంబ, పిల్లి, ఝాన్సీ పాల్గొనడం జరిగింది.

# చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు తప్పవు- ఎస్సై భూమేష్

**మందమర్రి/ చెన్నూరు జనవరి 06 అక్షర కలం ప్రతినిధి:-**

మందమర్రి మండలంరామకృష్ణాపూర్ పట్టణం లోని పలు దుకాణాలను మంగళవారం తనిఖీ చేసి, దుకాణ యజమానులకు ఉత్తర్వులు ఇచ్చిన ఎస్సై భూమేష్. బి– జోన్ సెంటర్, రాజీవ్ చౌక్ లో గల దుకాణ యజమానులతో చైనా మాంజా దారంను ప్రభుత్వం నిషేధించినదని, గతంలో పంతాగులు ఎగిరేసే సమయంలో చైనా మాంజా దారం వాడటం వలన చాలామంది ప్రజలు, వాహనదారులు గాయాలపాలైనరని కొంతమంది ప్రాణాలు సైతం పోగొట్టుకున్నారనీ, రాబోవు సంక్రాంతి పండగ సందర్బంగా రామకృష్ణాపూర్ పట్టణశీలోనీ దుకాణ యజమానులు ఎట్టి పరిస్థితుల్లో కూడ చైనా మాంజా దారం అమ్మవద్దని హెచ్చరించారు. పట్టణంలోనీ యువకులు, పిల్లలు పంతాగులు ఎగిరేసే సమయంలో ఎవరు కూడా చైనా మాంజా దారం వాడకూడదని, పండగను ప్రశాంతంగా, సుఖసంతోషాల మధ్యలో భద్రంగా జరుపుకువాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జంగు, ఓంకార్ పాల్గొన్నారు.



# సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాల్టీల్లో కాంగ్రెస్ జెండా ఎగారాలి

## సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం లో కార్యకర్తలు, నాయకులకు జగ్గారెడ్డి దిశా నిర్దేశం

**సంగారెడ్డి ప్రతినిది,అక్షరకలం..**

సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీ లలో కాంగ్రెస్ జెండా ఎగరాలిరానున్న మూడు సంవత్సరాలు మనం అధికారం లో ఉంటాం, మరో ఐదేళ్లు అధికారం లో తీసుకురావడానికి పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారుమీ వార్డ్ లలో క్యాండేట్ లను మీరే డిసైడ్ చేసుకోండి.

రిజర్వేషన్ లకు అనుగుణంగా అభ్యర్థులను ఎంపిక చేసుకోండి గత మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ లు గా పోటీ చేసి గెలిచిన వారు, ఓడిపోయిన వారు పూర్తి బాధ్యత తీసుకోండి బిసీ ఉన్న వార్డ్ లు, ఎస్సీ అయిన, ఎస్సీ ఉన్న వార్డ్ లు బిసీ అయిన అంతకుముందు ఆ వార్డుల్లో పోటీ చేసినా, గెలిచిన వారు బాధ్యత తీసుకోండికొత్తగా పార్టీ లో వచ్చిన వారికి కౌన్సిలర్ టికెట్ ఇవ్వం

పది సంవత్సరాలు అధికారం లో లేనప్పుడు పార్టీ లో ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందిఅసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల ముందు పార్టీ లోకి వచ్చిన వారికి రెండవ ప్రాధాన్యత నేను టీఆర్ఎస్ లో ఉన్నప్పుడు కాంగ్రెస్ రూలింగ్ లో ఉన్నా సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీ చైర్మెన్ లు టీఆర్ఎస్ గెలిపించిన నా కష్టం తో నేను బీజేపీ నుండి సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ గా గెలిచిన

**నా జీవితమంతా ప్రజలే...రాజకీయాలే.**

నేను మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారానికి రానునన్ను ఎవరు పిలువొద్దు.

వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే నిర్మలను ప్రచారానికి పికుచుకొండి.మీ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పథకాలు మీరే చెప్పుకుని ఒట్లడగండినేను పోలీసులతో పోరాడి రాజకీయం చేశాను, పోలీసులను అ డ్డం పెట్టుకుని రాజకీయాలు చేయలేదు

బతిమాలుడుతరా, దండం పెడుతరా ఎద్దైన చేయండి, సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటి ల పై కాంగ్రెస్ జెండా ఎగురవేయండి

**మీరు ఎన్నికల్లో ఎన్ని వాగ్దానా లైన చేయండి.. ఆ వాగ్దానాలను సీఎం రేవంత్ రెడ్డి నీ అడిగి చేయించే బాధ్యత నాది**

సదాశివపేట మున్సిపాలిటీకి, సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఆంజనేయులు , వాసిం భాయ్ ఇంచార్జ్ లు గా ఉంటారు. సంగారెడ్డి మున్సిపాలిటీ కి తోపాజి అనంత్ కిషన్, చిద్రుప్ప రఘు, జార్జ్, బొంగుల రవి ఇంచార్జ్ లుగా ఉంటారు. మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఓటమికి ఎవరు ప్రయత్నం చేసినా , టికెట్ రాని వారు వ్యతిరేఖంగా పనిచేసిన నా దగ్గరకు రానివ్వ ను నేను



ఒప్పుకోనుమున్సి పల్ ఎన్నికల్లో మన వారి దగ్గర డబ్బులు లేవని, వేరే డబ్బులున్న వ్యక్తి పోటీ చేస్తా అంటే నేను ఒప్పుకోను

**నా కూతురు కూచి కూడా ప్రచారానికి రాదు**

నేను ప్రచారానికి రాకున్నా సంగారెడ్డి పట్టణ ప్రజలు జగ్గారెడ్డి ని నమ్ముతారు. నన్ను ఎవరు వచ్చి కౌన్సిలర్ టికెట్ అడగవద్దుసంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గా కూన సంతోష్ ఉంటాడు బిసీ అయినా, బిసీ మహిళా అయిన, జెనరల్ అయిన కూన సంతోష్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గా ఉంటాడు

**వైస్ చైర్మన్ అభ్యర్థి గా షఫీ హాఫీజ్ ఉంటాడు**

సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఎస్సీ రిజర్వేషన్ అయితే మహేష్ లాల్ చైర్మెన్ గా ఉంటాడు.కమిటీ లు ఫైనల్ చేసిన వ్యక్తులే ఫైనల్ఎవరు టికెట్ కోసం గాంధీ భవన్ వెళ్లి పిసిసి ప్రెసిడెంట్ ను కలిసి ఇబ్బంది పెట్టొద్దు.సదాశివపేట ఎస్సీ రిజర్వ్ అయితే చిరు చైర్మెన్ అభ్యర్థి గా ఉంటాడుకాంగ్రెస్ అభ్యర్థులుగా నిర్ణయిం చిన వారిని ఓడగొట్టే ప్రయత్నం చేసేవారిని ఎన్నికల సమయం అని చూడకుండా సస్పెండ్ చేస్తాను అని జగ్గారెడ్డి అన్నారు.



# సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు సిఎం రేవంత్



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం : భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరిగే బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. జనవరి 18న యస్ఆర్ అండ్ బి జిఎన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభలో సిఎం పాల్గొంటారని ఉత్సవాల ఆహ్వాన సంఘ కార్యదర్శి బాగం హేమంతరావు తెలిపారు. హైదరాబాద్ నుంచి రెండు గంటలకు ఖమ్మం చేరుకుంటారని ఖమ్మంలో బహిరంగ -సభలో పాల్గొన్న అనంతరం ఖమ్మం నుంచి మేడారం వెళ్లనున్నట్లు హేమంతరావు తెలిపారు. శతాబ్ది ఉత్సావాల ముగింపు సందర్భంగా జరిగే సభకు లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని తెలిపారు. సిపిఐ జాతీయ -నాయకత్వంతో పాటు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరుకానున్నారని హేమంతరావు తెలిపారు.

# పిల్లను దారుణంగా హత్య చేసి ఆత్మహత్య యత్నం చేసిన తండ్రి

అక్షరకలం నారాయణపేట



నారాయణపేట జిల్లా మరికల్ మండలం తిలేరు గ్రామంలో కన్న తండ్రి కసాయిగా మారి కూతురు కొడుకును దారుణంగా హత్య చేసి ఆపై కోయిల్ సాగర్ డిస్టిబ్యూటరీ కాలువలో పడేసి తాను ఆత్మహత్య యత్నం చేసుకున్న దారుణ ఘటన చోటు చేసుకుంది. శివరాములు ఇద్దరు పిల్లలు రిత్విక (8), చైతన్య (5) భార్య మూడేళ్ల క్రితం విడాకులు ఇచ్చి పుట్టింటికి వెళ్లిపోయింది. కూతురుని ఆసుపత్రికి తీస్తుళ్తానని నిన్న రాత్రి 9 గంటల ప్రాంతంలో ఇంటి దగ్గర నుంచి ఇద్దరు పిల్లలను తీస్తుల్లి మద్యం మత్తులో పొలం వద్ద పిల్లల మెడకు ఉరి బిగించి దారుణంగా హత్య చేశాడు. అనంతరం దగ్గరలో ఉన్న కోయిల్



సాగర్ డిస్టిబ్యూటరీ కాలువలో పడేసి తాను సైతం పురుగుల మందు తాగి కరెంటు తీగలను పట్టుకోగా తీవ్ర గాయాలు అయా ్యయి. గాయాలతో ఉన్న శివరాములు విషయాన్ని తన స్నేహితుడికి ఫోన్ ద్వారా సవ ాచారం ఇచ్చాడు. దీంతో విషయం కుటుంబ సభ్యులకు తెలవడంతో వెంటనే ఘటన స్థలానికి చేరుకొని నీటిలో నుంచి పిల్లను బయటికి తీశారు. అప్పటికే పిల్లలు ఇద్దరు మృతి చెందగా వారిని నారాయణపేటలోని మార్చురీకి తరలించారు. తండ్రిని వైద్యం కొరకు మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రంగాలలో ఉచిత శిక్షణ

జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,జనవరి 06 అక్షర కలం

నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ రంగాలలో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని నిరుద్యోగ గిరిజన యువతి,యువకులు ఐటిఈఎస్ , లాజిస్టిక్స్, టెలికాం సెక్టార్, వ్యవసాయ సెక్టార్, ఆటోమేటిక్ ఎలక్ట్రానిక్స్ హెల్త్ కేర్ రిటైల్ టూరిజం, హాస్పిటాలిటీ ,బ్యూటీ ,వెల్నెస్, ఫ్యాషన్ మొదలగు వివిధ రంగాలలో ట్రైకార్ సంస్థ హైదరాబాద్ శిక్షణ కల్పిస్తుందని తెలిపారు. ఆసక్తి కలిగిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని , ఇతర వివరాలకు కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బి గెస్ట్ హౌస్‌లో ఏఐటియుసి నూతన క్యాలెండర్‌ల ఆవిష్కరణ

పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 06 అక్షర కలం

సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీఉవన్ బ్రాంచి ఆధ్వర్యంలో మంగళవారం సింగరేణి బి గెస్ట్ హౌస్‌లో నూతన సంవత్సర క్యాలెండర్‌లను కాంట్రాక్టు కార్మికులతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ విషయాన్ని యూనియన్ ఆర్జీఉవన్ బ్రాంచి అధ్యక్షులు ఎం.ఎ. గౌస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటియుసి నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, రూ.40 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈఎస్ఐ, పీఎఫ్ పథకాలు పూర్తిస్థాయిలో అమలయ్యేలా యూనియన్ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంట్రాక్టు వర్కర్స్ పాల్గొని యూనియన్ చేపడుతున్న ఉద్యమాలకు తమ మద్దతు తెలిపారు.



# కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చర్యలు

## - పోలీస్ కమిషనర్ సునీల్ దత్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

కోడి పందేలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని.. చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు జరగకుండా తీసుకుంటున్న చర్యలలో భాగంగా గతంలో కోడిపందేలు, పేకాట స్థావరాలు నిర్వహించిన వారిని బైండోవర్ చేయాలని, అదేవిదంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. టాస్క్ ఫోర్స్, నిఘా విభాగాలు ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి కోడిపందాలను కట్టడి చేయాలని



ఆదేశించారు.

చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చర్యలు

పక్షలతో పాటు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయించిన, వినియోగించిన వారి పట్ల కఠినంగా వ్యవహారిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాతి పండుగ సమిపిస్తున్న వేళ యువత గాలి పటాలను ఎగురవేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యువత అధికంగా చైనా మాంజా ఉపయోగించి గాలి పటాలను ఎగుర వేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువత వినియోగించే చైనా మాంజా ( సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షల గొంతు, రెక్కలు తెగిపోవడం, మనుషులకు గాయాలు కావడం జరుగుతుంది.ఎవరైనా చైనా మాంజా విక్రయించిన వినియోగించిన జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. చట్టవిరుద్ధమైన చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# పారదర్శక ఎన్నికల కోసం ఏర్పాట్లు చేయాలి

## మున్సిపల్ ఓటరు జాబితా పై ఎలాంటి ఫిర్యాదులు రావద్దు

## ముసాయిదా ఓటరు జాబితాను పునః పరిశీలన చేసి పారదర్శక జాబితాను రూపొందించాలి

## ఓటరు జాబితా పూర్తిగా పరిశీలించినట్లు ఈనెల 8 లోగా వెరిఫికేషన్ సమర్పించాలి

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్





అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనల ప్రకారం మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణను పూర్తి పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. మంగళవారం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల పై మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికలపై సంసిద్ధత సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఓటరు జాబితా పై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని, ఇందుకుగాను వార్డుల వారిగా ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాను పునః పరిశీలన చేసి పారదర్శక జాబితాను రూపొందించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఒక కాలనీలో ఉండే ఓట్లు రెండు, మూడు వార్డుల్లో విభజించినచోట జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో ప్రముఖుల పేర్లు తప్పిపోకుండా చూసుకోవాలన్నారు. ఓటరు జాబితాను పూర్తిగా పరిశీలించినట్లు ఈనెల 8న వెరిఫికేషన్ సమర్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్లు, విద్యుత్తు, దివ్యంగ ఓటర్లు ఓటు వేసేందుకు ర్యాంపులు, వీల్ చైర్ వంటి కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి, వీడియో వీవింగ్, ఆడిట్ వంటి టీములను ఏర్పాటు చేయాలని, ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో కమిషనర్లు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను గుర్తించి నిర్ణయించాలని, అలాగే పోలీస్ సహకారంతో సమస్యాత్మక అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. మాస్టర్ ట్రైనర్లను గుర్తించి సిబ్బంది శిక్షణ పొందే ఏర్పాటు చేయాలని, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ మెటీరియల్ తదితర అన్ని అంశాలను పరిశీలించాలని చెప్పారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు సయ్యద్ ముసాబ్ అహ్మద్, మల్లేశం, శ్రీనివాస్, రామదుర్గారెడ్డి, సుదర్శన్, దండు శ్రీనివాస్, ఎన్నికల విభాగం డిటి విజయ్, తదితరులు హాజరయ్యారు.

# పంటల సాగులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రావద్దు

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## మార్క్ఫెడ్ వేర్ హౌసింగ్ గోదాము ఆకస్మిక తనిఖీ

## 10 నిమిషాల్లోనే యూరియా స్టాక్ అయిపోతుందని కలెక్టర్ దృష్టికి తెచ్చిన రైతులు



అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

యూరియా సరఫరా పంటల సాగు లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం అయన నల్గొండ జిల్లా,



మిర్యాలగూడ సమీపంలో ఉన్న తుంగపహాడ్ మార్క్ఫెడ్ వేర్ హౌసింగ్ గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ యూరియా నిల్వలు, సరఫరా, రవాణా, లారీల ఏర్పాటు, సమస్యలను మార్క్ ఫెడ్ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీనివాస్ నగర్ లో ఉన్న ఎరువుల దుకాణం లో ఆన్ లైన్ ద్వారా నిర్వహిస్తున్న ఎరువుల సరఫరా ప్రక్రియను పరిశీలించారు. ఎరువుల విక్రయాలు ఆన్లైన్లో ఏ విధంగా చేస్తున్నారో డీలర్, రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ ఏ మండలంలోని రైతులకు ఆ మండలంలోనే ఎరువులు సరఫరా చేయాలని, ఆన్లైన్లో స్టాక్ చూపించిన 10, 20 నిమిషాల్లోనే యూరియా స్టాక్ అయిపోతున్నదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీస్తుళ్తానని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ తో రబీ వ్యవసాయ ప్రణాళిక పై సమీక్షంచారు. కాగా ఈ రబికి సంబంధించి జిల్లాలో 6,57,000 ఎకరాలు సాగు విస్తీర్ణం కానుందని, ప్రత్యేకించి రబీలో 74,000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు 35,000 మెట్రిక్ టన్నులు విక్రయించడం జరిగిందని, గోదాంలో 10000 మెట్రిక్ టన్నులు నిల్వ ఉండగా, డీలర్ల వద్ద మరో 3000 మెట్రిక్ టన్నుల యూరియా ఉందని తెలిపారు. ఎరువులకు సంబంధించి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న ఎరువుల ఆప్ పై కలెక్టర్ ఆరా తీశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మార్క్ ఫెడ్ అధికారి వీరస్వామి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సైదా నాయక్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



అక్షరకలం
APTELRNI No. 2009/27246

# చైనా మాంజాను నివారిద్దాం







**అక్షరకలం నిర్మల్**

ప్రభుత్వ జూనియర్ కళాశాల సారంగాపూర్ నందు ఈరోజు అటవీ శాఖ ఆధ్వర్యంలో (చైనా మాంజాను నివారిద్దాం - కాటన్ దారంతో గాలిపటాలను ఎగురవేద్దాం( అను అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనైనది. సంక్రాంతి పండుగ వేళ చైనా మాంజా వినియోగించి మానవులకు పశుపక్షదులకు పర్యావరణానికి హాని కలిగించవద్దని దానివల్ల కలుగు పర్యవసనాలను, అటవీ మరియు వన్యప్రాణి సంరక్షణ చట్టాలపై విద్యార్థులకు మహమ్మద్ నజీర్ ఖాన్, ఉప అటవీ క్షత్రాధికారి, సారంగాపూర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శంకర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, అధ్యాపకులు, సుజాత, వెన్నెల ఎఫ్. బి.ఓ లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రంగంపేటలో జూనియర్ కాలేజ్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే ని కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు......

**కొల్చారం, జనవరి 06(అక్షరకలం):-**



మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట లో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలని కొల్చారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొల్చారం మండలం మాజీ జెడ్పిటిసి అరిగే రమేష్ కుమార్, కొల్చారం మండలం యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మరెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపార కేంద్రమైన రంగంపేటలో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మరెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అరిగే రమేష్ కుమార్, తుంకలపల్లి సంతోష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు పరీక్షల హాల్ టైిట్ డౌన్లోడ్ చేసుకోవాలి..జిల్లా విద్యా అధికారి జి. శారద

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 06 అక్షర కలం**

టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు పరీక్షల హాల్ టిట్లు డౌన్లోడ్ చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 జనవరి 2026 నుండి 13 జనవరి 2026 వరకు నిర్వహించనున్న టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు పరీక్షల హాల్-ట్కిట్లను అధికారిక వెబ్సైట్ లో నుంచి అభ్యర్థులు జనవరి 3 నుండి వారి జిల్లా పేరు, ట్రేడ్ కోడతో ట్రేడ్ పేరు, అభ్యర్థి పేరును ఎంచుకోవడం ద్వారా ,అభ్యర్థి పుట్టిన తేదీ నమోదు చేయడం ద్వారా హాల్ ట్కిట్లను డౌన్లోడ్ చేసుకోవడానికి వీలు కల్పించమనీ, ఏదైనా స్పష్టత కోసం అభ్యర్థులు పెద్దపల్లి జిల్లా విద్యా అధికారి కార్యాలయంలో సంప్రదించవచ్చు అని విద్యాశాఖాధికారి జి. శారద ఆ ప్రకటనలో తెలిపారు.

# .పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర శస్త్రచికిత్స విజయవంతం

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 06 అక్షర కలం**

తీవ్రమైన కడుపు నొప్పితో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ఓ మహిళకు వైద్యులు అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన 40 ఏళ్ల మహిళ తీవ్ర కడుపు నొప్పితో ఆసుపత్రికి రాగా, స్కానింగ్ పరీక్షల్లో గర్భ సంచి పక్కన ఉన్న అండాశయంలో పెద్ద గడ్డ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు.వెంటనే అన్ని రకాల అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం, వైద్యులు అత్యవసరంగా ఆపరేషన్ చేపట్టారు. ఈ శస్త్రచికిత్సను వైద్య బృందం విజయవంతంగా పూర్తి చేయడంతో ప్రస్తుతం పేషెంట్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.ఈ సర్జరీలో పాల్గొన్న డాక్టర్ అనసూయ, డాక్టర్ భవానితో పాటు ఓటీ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఇటువంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించగల ుగుతున్నామని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల క్లిష్టమైన వైద్య సేవలు, శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడకుండా ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ . శ్రీధర్ కోరారు.



# పిర్యాదులను పరిష్కరించి ఓటర్ జాబితా రూపొందించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట అక్షరకలం**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫిరెన్స్ హాల్ లో మంగళవారం గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులతో,మున్సిపల్ కమిషనర్లు, సిబ్బందితో ఓటర్ జాబితా తయారిపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీలలోని 141 వార్డులలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ జాబితాను రూపొందించి జనవరి 1 న వార్డుల వారీగా ప్రకటించటం జరిగిందని ఈ ముసాయిదా జాబితాపై ఇప్పటికే సోమవారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించామని ,వచ్చినవి వచ్చినట్టుగా పరిష్కరించి ఈనెల 10వ తేదీన మున్సిపాలిటీలలో వార్డుల వారీగా తుది ఓటర్ జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. ఓటర్ జాబితాలో నమోదు అయి నివసిస్తున్న చిరునామా ప్రకారం ఒకే కుటుంబంలోని సభ్యుల ఓట్లు అన్ని ఒకే వార్డులో వచ్చే విధంగా, ఓటర్ జాబితాలో వార్డుల విభజన, మ్యాపింగ్ లాంటివి వార్డ్ స్థాయి అధికారి క్షత్రస్థాయిలో పరిశీలన చేసి సజావుగా రూపొందిస్తే ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అస్కారం ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారుఅదనపు కలెక్టర్_ సీతారామరావు మాట్లాడుతూ 1 అక్టోబర్ 2025 నాటి ఓటర్ జాబితాను ఆధారంగా చేసుకొని ముసాయిదా ఓటర్ జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించటం జరిగిందని వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి సక్రమంగా ఓటర్ జాబితా తయారు చేయాలని ఆదేశించారు. ఏ.ఎస్.డి (ఆబ్సెంట్, షిఫ్టింగ్, డెత్)జాబితాను తర్వాత అందజేస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, బి జే పి ప్రతినిధి చల్లమల నరసింహ,హబీద్,బి ఆర్ ఎస్ ప్రతినిధిలవ కుశ, సత్యనారాయణ, సి పి ఎం ప్రతినిది గోపి సూర్యాపేట మున్సిపాల్టీ జాబితా పై అలాగే సైదా నాయక్ హుజూర్నగర్ మున్సిపాలిటీ ముసాయిదా ఓటర్ జాబితా పై పలు అభ్యంతరాలను కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా వెంటనే క్షత్రస్థాయి పరిశీలన చేసి పరిష్కరించాలని కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశానికి బి జే పి నుండి హబీద్, సి హెచ్ నరసింహ,కాంగ్రెస్ నుండి చకిలం రాజేశ్వరావు, సి పి ఐ నుండి బి వెంకటేశ్వర్లు,బి ఎస్ పి నుండి రాంబాబు,బి ఆర్ ఎస్ నుండి సవరాల సత్యనారాయణ, లవకుశ,,సి పి ఎం నుండి కోట గోపి, వై ఎస్ ఆర్ సి పి నుండి దేగల రమేష్ , హుజూర్నగర్ నుండి గెల్లి రవి, సైదా నాయక్ మున్సిపల్ కమిషనర్లు హనుమంత రెడ్డి, రమాదేవి,శ్రీనివాస్ రెడ్డి అశోక్ రెడ్డి,మున్వర్ ఆలీ, సంతోష్ కుమార్, డి టి వేణు,మున్సిపల్ హాజరైనారు.




# మెదక్ జిల్లా పరిధిలో చైనా మంజా పూర్తిగా నిషేధం

**నిబంధనలకు విరుద్ధంగా విక్రయించినా, వినియోగించినా కఠిన చట్టపరమైన చర్యలు.....**

**కరెంట్ స్థంభాలకు దూరంగా, సురక్షతమైన మైదానాల్లోనే గాలిపటాలు ఎగురవేయాలి.....**

**జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు.....**



**మెదక్,డిసెంబర్ 06( అక్షర కలం):-**

మెదక్ జిల్లా పరిధిలో చైనా మంజాను పూర్తిగా నిషేధించినట్లు జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని ఉల్లంఘిస్తూ చైనా మంజాను విక్రయించినా, వినియోగించినా లేదా దాని వల్ల ఎవరికైనా ప్రమాదం సంభవించినట్లయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాబోయే సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని, జిల్లా వ్యాప్తంగా సీసీఎస్ పోలీసుల, స్థానిక పోలీస్ల ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారయ్యే చైనా మంజా పర్యావరణానికి తీవ్ర హాని కలిగించడంతో పాటు, ప్రజలు, వాహనదారులు, పక్షులకు ప్రాణాపాయం కలిగించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. గతంలో చైనా మంజాతో గాలిపటాలు ఎగురవేసే సమయంలో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, కొన్నిసార్లు గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడా తీవ్రంగా గాయపడిన ఘటనలు నమోదయ్యాయని తెలిపారు. ఈ కారణాల దృష్ట్యానే చైనా మంజాపై సంపూర్ణ నిషేధం విధించబడిందని జిల్లా ఎస్పీ వివరించారు. చైనా మంజా విక్రయాలు, వినియోగంపై పర్యావరణ పరిరక్షణ చట్టంఉ1986 ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో ఎక్కడా చైనా మంజా విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు చైనా మంజాను ఉపయోగించకుండా, ఎవరికీ హాని కలగని సాధారణ దారాలతో గాలిపటాలు ఎగురవేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. గాలిపటాలు ఎగురవేసే వారు తప్పనిసరిగా కరెంట్ స్థంభాలకు దూరంగా, మైదానాలు వంటి సురక్షతమైన ప్రదేశాల్లోనే గాలిపటాలు ఎగురవేయాలని సూచించారు. అలాగే బిల్డింగులపై నుంచి గాలిపటాలు ఎగురవేసే వారు తగిన భద్రతా చర్యలు పాటించి అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. ఎవరైనా చైనా మంజా విక్రయాలు లేదా వినియోగం గమనించినట్లయితే వెంటనే డయల్ఉ100కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.

# అభ్యంతరాలన్నింటిని క్షణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తాం

**జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

**జిల్లావ్యాప్తంగా 825 అభ్యంతరాలు**

**10న తుది ఓటరు జాబితా ప్రచురన**

**800 ఓట్లకు మించి ఓటర్లు ఉంటే మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు**

**అక్షరకలం ప్రతినిధి నల్గొండ**



మున్సిపల్ వార్డుల వారీగా ఈనెల 1న ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా పై వచ్చిన అభ్యంతరాలన్నింటిని క్షణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల ముసాయిదా ఓటరు జాబితా పై అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా పై 825 అభ్యంతరాలు వచ్చాయని, ముఖ్యంగా ఒక వార్డులో ఉన్న ఓటర్లు మరో వార్డులో రావడం, కుటుంబ సభ్యులకు వేరు వేరు పోలింగ్ కేంద్రాలలో ఓట్లు రావడం, ఒక కాలనీ ఓటర్లు రెండు మూడు పోలింగ్ కేంద్రాలలో ఉండడం వంటి వాటిపై ఎక్కువగా అభ్యంతరాలు వచ్చినట్లు తెలిపారు. వార్డువారిగా ప్రచురించిన ఓటరు జాబితా పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పునః పరిశీలన చేస్తున్నామని, రాజకీయ పార్టీల ప్రతినిధులకు అయన తెలియజేశారు. వీటన్నిటిని ఈ నెల 9 లోపు పరిశీలించి 10న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని, అంతలోపు ఇంకా ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీలు తెలియజేయాలని కోరారు. 1 అక్టోబర్ 2025 ఆధారంగా ఓటరు జాబితాలో అప్డేట్ అయిన వాటిని మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, దీని ద్వారానే తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని వెల్లడించారు. ఏలాంటి తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించి మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. అంతకుముందు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపుకలెక్టర్ వై.అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 1న మున్సిపాలిటీలలో ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని, అభ్యంతరాల స్వీకరణకై మున్సిపాలిటీలలో హెల్ప్ డెస్క్ తో పాటు, కంప్యూటర్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యంతరాలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ తుది ఓటరు జాబితా ప్రకటించే ముందే వార్డు హద్దులను నిర్ణయించాలని, కొత్తగా ఇంటి నంబర్లు వచ్చిన చోట ఓటరు జాబితాలో టాలీ కావడం లేదని, ఒక ఇంట్లో ఓట్లు వేరే వేరే వార్డులకు వెళ్లడం జరిగిందని, అలాగే డబుల్ ఓట్లను, చనిపోయిన వారి ఓట్లను తొలగించాలని, మున్సిపల్ ఎన్నికలపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని, ముసాయిదా జాబితా ముందే అన్ని రాజకీయ పార్టీలకు ఇవ్వాలని, అద్దె ఇళ్లల్లో ఉన్న వారికి రెండు, మూడు చోట్ల ఓట్లు ఉన్నాయని, అలాంటివి తొలగించాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఒక పోలింగ్ కేంద్రం పరిధిలో 800 ఓట్లకు మించి ఎక్కువ ఓటర్లు ఉన్నచోట్ల అదే లొకాలిటీలో మరో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, 1 అక్టోబర్ 2025 ఆధారంగా బిఎల్ఓ ల ద్వారా ఫామ్ 7, 8 లో తీసుకున్న వివరాల ఆధారంగా ఓటర్ల అప్ డేషన్ ఉంటుందని తెలిపారు. నేషనల్ కాంగ్రెస్ నుండి నర్సింహారావు, బిఆర్ఎస్ నుండి పిచ్చయ్య, బిజెపి నుండి లింగస్వామి, ఎంఐఎం నుండి మహమ్మద్ రజియుద్దిన్, టిడిపి నుండి రాజశేఖర్ రెడ్డి లు మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఎం నుండి నర్సిరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు హాజరయ్యారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955